


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162



## కుప్పంలో కీలక మార్పులు..




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 152 | సోమవారం 08 - 06 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


# ఉపాధి హామీలో.. ఫీల్డ్ అసిస్టెంట్ల దోపిడీ..!

- -- పనులకు వెళ్లకున్నా.. అకౌంట్ లలో జమవుతున్న బిల్లులు
- -- అర్హుల పొట్ట కొడుతున్న అక్రమార్కులు..
- -- జిల్లాలోని కొన్ని గ్రామాలలో సగం - సగం దందా..!
- --అధికారుల పర్యవేక్షణ కరువు..










**నంద్యాల బ్యూరో, జూన్07(నంది పత్రిక):-**

గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు చేతినిండా పని కల్పించి వలసలు నివారించాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొందరికి కాసుల వర్షం కురిపిస్తుంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన కొందరు అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లతో చేతులు కలపడంతో ఉపాధి నిధులు అర్హుల పొట్ట నింపాల్సింది పోయి అక్రమార్కుల జేబుల్లోకి చేరుతున్నాయి. పనులకు వెళ్లకుండా ఇంట్లో కూర్చున్న వారికి సైతం భారీగా బిల్లులు చెల్లిస్తూ అందులో సగం వాటలు దండుకుంటూ సరికొత్త ఫీల్డ్ మాయాజాలానికి తెరలేపారు.

**రేక్కాడకుండానే డొక్కా నిండుతుంది**

నంద్యాల జిల్లా లోని చాలా గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం... కూలీలు రోజువారీగా పని ప్రదేశానికి వెళ్లి నిర్ణీత సమయంలో పనులు చేయాల్సి ఉంటుంది. కానీ, జిల్లా లోని పలు గ్రామాల్లో సీన్ రివర్స్ అయింది. గ్రామంలోని కొందరు బడా బాబులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ముందస్తుగా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. వీరు ఒక్క రోజు కూడా పనికి వెళ్లరు, కనీసం గునపం, పార కూడా పట్టుకోరు.

# నీటి మీద బతుకు పోరాటం



- కష్టాల మధ్యే మత్స్యకారుల జీవనం
- మృగశిర కార్తె.. చేపల సందడి
- జిల్లాలో నాలుగు ప్రాజెక్టులు, 456 చెరువులు, కుంటలు
- జిల్లా వ్యాప్తంగా 168 మత్స్య పారిశ్రామిక సంఘాలు, 9,220 మంది సభ్యులు

ఏటికి ఎదురీదినా కష్టాల పయనం సాగిస్తున్నారు. కమ్ముకున్న మంచులోనూ... చలివేసినా.. వానొచ్చినా... భుజాన బుట్ట.. చేతిలో వలతో మత్స్యకార్మికుడు సాగిపోతాడు. గంగమ్మతల్లిని నమ్ముకొని బతుకు పోరాటాన్ని సాగిస్తున్నారు. ఉరుములు మెరుపులకు గుండెల్లో భయానికి తావివ్వకుండా ప్రకృతి ఆవేశాలకు కాస్త వెనకడుగు వేసినా తిరిగి తన బతుకు పోరాటాన్ని కొనసాగిస్తాడు. వారు బతుకు నిత్యం ఒడ్డున పడ్డ చేపలా విలవిల్లాడినా కుటుంబాలను పోషించుకోవడానికి చేపల వేట సాగిస్తాడు. ప్రభుత్వం చేయూతను అందిస్తుండడంతో ఉపాధిలో మార్పులు కనిపిస్తున్నాయి. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సాగిన ఎత్తిపోతలతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరుతో పాటు చెరువులు జలకళ సంతరించుకున్నాయి. మత్స్యశాఖ సబ్సిడీపై చేపపిల్లలను చెరువుల్లో వదలడం, రుణాలు, వాహనాలు, అందిసూ

## ఏపీలో '108' సేవలకు కొత్త రూపు




## పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం.. ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కమిటీ రద్దు

- ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కమిటీ రద్దు
- నాయకుల మధ్య విభేదాలు, క్రమశిక్షణ లోపించడమే కారణం
- ఈ మేరకు నిర్ణయం తీసుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్
- ప్రకాశం జిల్లా తర్వాత నెల్లూరు కమిటీపై వేటు
- కొత్త కమిటీ నియామకం వరకు కేంద్ర కార్యాలయం పర్యవేక్షణ



జనసేన పార్టీలో ప్రక్షాళన దిశగా అధినేత పవన్ కల్యాణ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పార్టీ కమిటీలన్నింటినీ రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా, నగర, మండల, గ్రామ స్థాయి కమిటీలను రద్దు చేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. నెల్లూరు జిల్లాలో నాయకుల మధ్య తీవ్రమైన విభేదాలు, క్రమశిక్షణారాహిత్యం పెరిగిపోయిందని పార్టీ అధిష్ఠానం దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది.

## రేపటి తిరుపతి సభ ఘనంగా నిర్వహించాలి

- అమరావతి, విశాఖ సభలనూ విజయవంతం చేయాలి
- కార్యకర్తలను భాగస్వాములను చేయాలి
- సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి: సీఎం
- కూటమి నేతలతో జూమ్ కాన్ఫరెన్స్



కూటమి ప్రభు త్వం తలపెట్టిన మూడు విజయోత్సవ సభల్లో మొదటి సభను మంగళవారం తిరుపతిలో ఘనంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు మూడు పార్టీల నేతలకు పిలుపిచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు, మోదీ ప్రధానిగా 12 ఏళ్ల పాలన విజయాలపై

## ఏపీలో రేర్ ఎర్త్ హబ్..

రష్యా సంస్థతో మాస్కోలో మంత్రి లోకేష్ కీలక భేటీ



# ఉపాధి హామీలో.. ఫీల్డ్ అసిస్టెంట్ల దోపిడీ..!

కానీ, ప్రతి వారం వీరి ఖాతాల్లోకి డబ్బులు జమవుతున్నాయి. కాయకష్టం చేసే పేదవాడికి కూలి దక్కడం గగనమవుతుంటే.. ఇక్కడ మాత్రం ఎలాంటి శ్రమా లేకుండా, రెక్కాడకుండానే అక్రమార్కుల డొక్కా నిండుతుండటం గమనార్హం.

**సగం సగం ఒప్పందం** : జిల్లా లోని ప్యాపిలి మండలం జలదుర్గం, మిడుతూరు మండలం తలముడిపి, బనగానపల్లె మండలం నందివర్గం, నంద్యాల మండలం పోలూరు, ఉయ్యాలవాడ మండలం పెద్ద ఎమ్మనూరు, కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామాలలో ఈ క్రమ అక్రమాలు భారీగా సాగుతున్నట్లు తెలుస్తుంది. ఈ గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర కీలకంగా మారినట్లు సమాచారం. పనికిరాని వారి పేర్లను మాస్టర్లలో నమోదు చేసి ఆన్లైన్ హాజరు వేస్తున్నారు. ఖాతాలో బిల్లు పడగానే సదురు లబ్ధిదారుడు నుండి ఫీల్డ్ అసిస్టెంట్లు 50% కమిషన్ వసూలు చేస్తున్నారని అక్కడ ఈ "సగం -- సగం" ఒప్పందం జోరుగా సాగుతుందని ఉపాధి కూలీలు బహిరంగగానే ఆరోపిస్తున్నారు. కష్టపడకుండా కూలికి సగం ఏమి చేయకుండా ఫిల్ అసిస్టెంట్ కు సగం అన్నమాట. ఇంట్లో కూర్చున్న వారికి అక్రమంగా బిల్లు చెల్లిస్తున్న ఫిల్ అసిస్టెంట్లు ఎండనక వాననక కష్టపడే నిజమైన కూలీల పొట్ట కొడుతున్నారు. క్షేత్రస్థాయిలో నిజాయితీగా పనిచేసే కూలీలకు రకరకాల సాకులు చెబుతూ బిల్లు సకాలంలో చెల్లించకుండా తిప్పించుకుంటున్నారు. పనిచేయని వారికి మాత్రం నిమిషాల్లో బిల్లులు పడుతుండడం వెనుక ఉన్న మతలబు ఏమిటని తోటి కూలీల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బయోమెట్రిక్, జియో టాకింగ్, పేస్ యాప్ వంటి సాంకేతికతను కూడా ఈ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటూ ప్రభుత్వ నిధులను యదేచ్ఛగా దోచుకుంటున్నారనే ఆరోపణలు బలం గా వినిపిస్తున్నాయి.

**ఉన్నత అధికారుల పర్యవేక్షణ ఏది?**

పై విధంగానే జిల్లా వ్యాప్తంగా చాలా గ్రామాల్లో ఈ కార్యక్రమాలు సాగుతున్న అధికారులు మాత్రం కంటి తూర్పు చర్యలతో సరిపెడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఏటా నిర్వహించే సోషల్ ఆడిట్ కేవలం రికార్డుల సరి చూడడానికి పరిమితమవుతుందని క్షేత్రస్థాయి పరిశీలన శూన్యమని స్థానికులు మండిపడుతున్నారు. ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్ లు వంటి అధికారులు క్షేత్రస్థాయి పనులను క్రమం తప్పకుండా పరిశీలించాల్సి ఉన్న కార్యాలయలకే పరిమితం కావడం ఈ అక్రమార్కులకు మరింత వరంగా మారింది. నిజాయితీగా పని చేసే కూలీలకు సకాలంలో పూర్తిగా బిల్లులు ఇవ్వకుండా అక్రమార్కులకు కొమ్ము కాస్తున్న జిల్లా లోని ఫీల్డ్ అసిస్టెంట్ ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు ఉపాధి కూలీలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారుల స్పందించి జిల్లా లోని అన్ని గ్రామాలలో ముఖ్యంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న గ్రామాలలో తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరిపాలని నకిలీ మాస్టర్లపై నిగా పెట్టి బాధ్యులైన ఫీల్డ్ అసిస్టెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



**అవినీతి ఫీల్డ్ అసిస్టెంట్ ల పై చర్యలు తీసుకోవాలి – రంగనాయుడు సిపిఐ జిల్లా కార్యదర్శి**

జిల్లాలో అవినీతికి అలవాటు పడిన కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. కూలి పనికి రాని వారికి కాకుండా, ప్రతి రోజు ఉపాధి పనికి వచ్చే ప్రతి కూలికి డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలి.

**విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం -- సూర్య నారాయణ, డ్వామా పీడీ నంద్యాల.**

నంద్యాల జిల్లా లోని గ్రామాలలో ఉపాధి హామీ పనుల పై వస్తున్న అక్రమ ఆరోపణలు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. ఫీల్డ్ అసిస్టెంట్ల అవినీతి బయటపడితే చర్యలు తీసుకొవడానికి ఏమాత్రం వెనకాడను.

# రేపటి తిరుపతి సభ ఘనంగా నిర్వహించాలి

రాష్ట్రవ్యాప్తంగా తిరుపతి, అమరావతి, విశాఖపట్నంల్లో బహిరంగ సభలను నిర్వహించనున్నారు. తిరుపతి సభను సుపరిపాలన థీమ్‌తో జరుపనున్నారు. దీనిపై ఆదివారం సాయంత్రం కూటమి నేతలతో సీఎం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సభల్లో పెద్దఎత్తున కూటమి కార్యకర్తలను భాగస్వాములను చేయాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా సభలు జరపాలని, వాటిని విజయవంతం చేయాలని కోరారు. సమావేశం లో.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు.. జనసేన నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ హరిప్రసాద్, బీజేపీ నుంచి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం..

## ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కమిటీ రద్దు

నాయకులు పార్టీ విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, వారి వైఖరి వల్ల కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జన సైనికులు, పార్టీ మద్దతుదారుల నుంచి ఫిర్యాదులు అందాయని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు."క్రమశిక్షణ లేని చోట వ్యవస్థను సక్రమంగా నిర్వహించలేం. అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది" అని పవన్ వివరించారు. కొద్ది రోజుల క్రితమే ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీని కూడా ఇదే కారణాలతో రద్దు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అదే తరహా చర్యను ఇప్పుడు నెల్లూరు జిల్లా విషయంలోనూ తీసుకున్నట్లు తెలిపారు. పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం.. ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కమిటీ రద్దు నాయకులు పార్టీ విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, వారి వైఖరి వల్ల కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జన సైనికులు, పార్టీ మద్దతుదారుల నుంచి ఫిర్యాదులు అందాయని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు."క్రమశిక్షణ లేని చోట వ్యవస్థను సక్రమంగా నిర్వహించలేం. అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది" అని పవన్ వివరించారు. కొద్ది రోజుల క్రితమే ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీని కూడా ఇదే కారణాలతో రద్దు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అదే తరహా చర్యను ఇప్పుడు నెల్లూరు జిల్లా విషయంలోనూ తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిర్ణయంతో జిల్లా సమన్వయ బాధ్యతలు చూస్తున్న వారితో సహా కమిటీల్లోని సభ్యులందరూ తమ బాధ్యతల నుంచి తప్పుకున్నట్లయింది. కొత్త కమిటీని నియమించేంత వరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ వ్యవహారాలను కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షిస్తామని జనసేన స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో జిల్లా సమన్వయ బాధ్యతలు చూస్తున్న వారితో సహా కమిటీల్లోని సభ్యులందరూ తమ బాధ్యతల నుంచి తప్పుకున్నట్లయింది. కొత్త కమిటీని నియమించేంత వరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ వ్యవహారాలను కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షిస్తామని జనసేన స్పష్టం చేసింది.

# ఏపీలో '108' సేవలకు కొత్త రూపు

**ఆంధ్రప్రదేశ్‌లో సమూలంగా మారిన 108 అంబులెన్స్ సేవలు**

**జూన్ 2025 నుంచి మే 2026 వరకు**

**7.78 లక్షల అత్యవసర కేసులకు సేవలు**

**భవ్య హెల్త్ కేర్‌తో కలిసి అధునాతన టెక్నాలజీ వినియోగం**

**1.13 లక్షల రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో చికిత్స**

**లక్షకు పైగా గర్భిణులను ఆసుపత్రులకు సురక్షితంగా తరలింపు**

ఆంధ్రప్రదేశ్‌లో 108 అంబులెన్స్ సేవలను ప్రభుత్వం సమూలంగా ఆధునీకీకరించి, లక్షలాది మందికి అత్యవసర సమయాల్లో ప్రాణదాతగా నిలుపుతోంది. "ప్రాణం కాపాడటంలో ప్రతి సెకను విలువైంది" అనే నినాదంతో పనిచేస్తూ, గత ఏడాది కాలంలోనే దాదాపు 7.78 లక్షల మందికి అత్యవసర సేవలు అందించినట్లు ఆదివారం ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. భవ్య హెల్త్ కేర్ భాగస్వామ్యంతో సంకీర్ణ ప్రభుత్వం ఈ సేవలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దింది. అధునాతన జీపీఎస్ ట్రాకింగ్, రియల్-టైమ్ ట్రాఫిక్ రూటింగ్, డిజిటల్ పేషెంట్ లాగ్స్ వంటి టెక్నాలజీని జోడించి, ప్రమాదం జరిగిన తర్వాత అత్యంత కీలకమైన 'గోల్డెన్ అవర్'లో బాధితులకు సత్వర చికిత్స అందేలా చర్యలు తీసుకుంది. 2025 జూన్ నుంచి 2026 మే మధ్య కాలంలో 108 బృందాలు మొత్తం 7,78,799 ఎమర్జెన్సీ కాల్స్‌కు స్పందించాయి. ఇందులో 1,13,764 రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన చోటే స్థిరమైన చికిత్స అందించారు. అదేవిధంగా, గ్రామీణ ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ, 1,05,786 మంది గర్భిణులను సురక్షితంగా ఆసుపత్రులకు తరలించారు. ఇది మాతాశిశు మరణాల రేటును తగ్గించడంలో గణనీయంగా దోహదపడింది.

ఇక ఇతర కేసుల వివరాలు చూస్తే, శ్వాసకోశ సమస్యలతో 97,118 మందికి, గుండె సంబంధిత సమస్యలతో 45,951 మందికి, పక్షవాతంతో బాధపడుతున్న 20,278 మందికి తక్షణ వైద్య సహాయం అందించారు. అంబులెన్సులలో అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ (ఏఎల్ఎస్) సిస్టమ్స్, శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉండటం వల్ల ఎంతోమంది ప్రాణాలు నిలబడుతున్నాయని ప్రభుత్వం తన ప్రకటనలో వివరించింది.

# ఏపీలో రేర్ ఎర్త్ హబ్..

**మాస్కోలో రష్యా రేర్ ఎర్త్ సంస్థ 'గిరెడ్‌మెట్'తో మంత్రి నారా లోకేష్ భేటీ**

**ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ రిఫైనింగ్ హబ్ ఏర్పాటుకు ప్రతిపాదన**

**నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ల తయారీ కేంద్రంపై చర్చలు**

**భారత ఈవీ, పవన విద్యుత్ మార్కెట్లే లక్ష్యంగా ప్రాజెక్టులు**

**మాస్కోలోని అణుశక్తి మ్యూజియాన్ని సందర్శించిన లోకేష్**

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రష్యాలో పర్యటిస్తున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్, మాస్కోలో కీలక సమావేశంలో పాల్గొన్నారు. రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ ఖనిజాల సంస్థ 'గిరెడ్‌మెట్ ఇనిస్టిట్యూట్' ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో లభించే భారీ ఖనిజ వనరులను ఉపయోగించుకుని, ఒక డీప్ ప్రాసెసింగ్, రేర్ ఎర్త్ ఎలిమెంట్ (ఆర్ఈఈ) రిఫైనింగ్ హబ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ ప్రతిపాదించారు. అలాగే, భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), పవన విద్యుత్ మార్కెట్ల అవసరాలను తీర్చేందుకు గిరెడ్‌మెట్ సాంకేతికతతో నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పేందుకు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, "విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో ఉన్న భారీ ఖనిజ వనరులను ఆధారంగా డీప్ ప్రాసెసింగ్ & రేర్ ఎర్త్ ఎలిమెంట్ (ఆర్ఈఈ) రిఫైనింగ్ హబ్ ఏర్పాటుకు, నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు భాగస్వామ్యం వహించాలని కోరాను" అని తెలిపారు. మాస్కోలోని అతిపెద్ద అణుశక్తి మ్యూజియాన్ని కూడా లోకేష్ సందర్శించారు. ఈ పర్యటన తనకు ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందని, విజ్ఞానం, చరిత్ర, సాంకేతికతల సమన్వయ వేదికగా ఈ మ్యూజియం నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

# ఆకాశంలోసగానికి అవార్డుల్లో అన్యాయం!

5/63 అంటే ఎంత? శాతాల్లో లెక్కవేసి చూస్తే 7.9 శాతం వస్తోంది. ఇవే గనుక మార్కులు అయివుంటే "మా కడుపున చెడబుట్టావు" కాటగిరీకి చెందుతాయి. ఎన్నికల్లో వచ్చిన ఓట్లు అయివుంటే "డిపాజిట్ కోల్పోయే" లెక్కకి చెందుతాయి. కానీ దురదృష్టవశాత్తూ, ఇది గత 70 ఏళ్ళలో భారతీయ సాహిత్యంలో తలమానికమైన అవార్డుల్లో ఒకటైన కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న తెలుగు రచయితల్లో మహిళల సంఖ్య.ఒక రచయితను అంచనా కట్టడానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారమే గీటురాయి కాదనేది వాస్తవమే. కానీ, దశాబ్దాలుగా కొనసాగుతున్న ఇతర గుర్తింపులు అరుదైన తెలుగు సాహిత్య వాతావరణంలో ఇది చాలా ముఖ్యమైన పురస్కారం. స్త్రీవాద సాహిత్యం, మహిళా చైతన్యం ఉవ్వెత్తున ఎగసి తెలుగు సాహిత్యాన్ని గత శతాబ్దంలోనే సుసంపన్నం చేసినా అకాడమీ గుర్తింపు మాత్రం ఐదంటే ఐదుగురే మహిళలు అందుకోవడం ఏమిటన్నది మనం వేసుకుని తీరాల్సిన ప్రశ్న.కేంద్ర సాహిత్య అకాడమీని 1954లో భారత ప్రభుత్వం స్వయంప్రతిపత్తి కలిగిన జాతీయ సాహిత్య సంస్థగా స్థాపించింది. ఏటా అకాడమీ బడ్జెట్‌లో ప్రధాన భాగం కేంద్ర సాంస్కృతిక శాఖ కేటాయింపుల నుంచి వస్తుంది. రకరకాల పనులు చేసినా సాహిత్యలోకంలో అకాడమీ పేరు తలచుకోగానే పురస్కారాలే గుర్తుకు వస్తాయి. తెలుగు సహా 24 భాషల్లో ప్రతీ ఏటా ఒక 'ఉత్తమ రచన'కు ఈ పురస్కారాన్ని అందిస్తున్నారు. క్రమేపీ ఇతర పురస్కారాలను, గుర్తింపులను (సాహితీ సమ్మాన్, సాహిత్య అకాడమీ ఫెలోషిప్, సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం, బాల సాహిత్య పురస్కారం, యువ సాహిత్య పురస్కారం) ఏర్పరిచి ఏటేటా ఇస్తున్నా, మెయిన్ అవార్డు అని సాహిత్యకారులు పిలుచుకునే ఈ పురస్కారానికి ఉన్న ఆకర్షణ వేరు.

1955 నుంచి గత ఏడు దశాబ్దాలుగా మొత్తం 63 మందికి తెలుగులో ఈ పురస్కారాలు ఇచ్చారు. మొదటి రెండున్నర దశాబ్దాలు మహిళలకు ఒక్క పురస్కారం కూడా దక్కలేదు. 1982లో ఇల్లిందల సరస్వతీదేవి ఈ అవార్డు అందుకున్న తొలి తెలుగు మహిళగా నిలిచారు. దశాబ్దాల పాటు సమాజంలో వచ్చిన మార్పులకు అద్దంపడుతూ ఆవిడ రాసిన వంద కథల సంపుటి 'స్వర్ణకమలాలు'కు ఈ పురస్కారం ప్రకటించారు. మరో దశాబ్దం తర్వాత 1992లో మాలతీ చందూర్‌కు 'హృదయనేత్రి' నవలకుగాను అకాడమీ అవార్డు వచ్చింది. దశాబ్దాలపాటు ఆవిడ పేరు తెలుగునాట ఇంటింటా తెలుసు. 'ప్రమదావనం', 'నన్ను అడగండి', 'పాత కెరటాలు', 'కొత్త కెరటాలు' వంటి శీర్షికలు నిర్వహించడమే కాక నవలలు, కథలు రాశారు. మరో పుష్కరం గడిచాకా 2005లో అబ్బూరి ఛాయాదేవికి 'తన మార్గం' కథా సంకలనానికి పురస్కారం దక్కింది. కథా సాహిత్యంలో స్త్రీవాద దృక్పథాన్ని ప్రభావశీలంగా ఉపయోగించుకున్న ఛాయాదేవిని ఈ పురస్కారం అందుకున్న తొలి తెలుగు స్త్రీవాద రచయితగా గుర్తించవచ్చు. 2013లో 'సాహిత్యాకాశంలో సగం' వ్యాస సంకలనానికి గాను కాత్యాయని విద్మహేకు అకాడమీ అవార్డు లభించింది. తెలుగులో సాహిత్య విమర్శ, పరిశోధనల్లో కృషిచేసిన మహిళకు ఈ పురస్కారం లభించిన ఏకైక సందర్భం ఇదే. 2015లో ప్రముఖ స్త్రీవాద రచయితల్లో ఒకరైన ఓల్గాకు 'విముక్త' కథా సంకలనానికి గాను పురస్కారం లభించింది. కథలు, నవలలు, అనువాదాలు మొదలుకొని బహుముఖాల్లో ఆవిడ సాహిత్యకృషి కొనసాగింది. జాతీయస్థాయిలోనూ ఓల్గా రచనల అనువాదాలకు ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తోంది. 200515 మధ్యలో 3 పురస్కారాలు మహిళలకు లభించడంతో పరిస్థితి మెరుగుపడుతోందన్న సూచన కనిపించినా 201625 దశాబ్దంలో ఒక్క ఏడాదీ మహిళలు ఎంపిక కాకపోవడం వల్ల పరిస్థితి మళ్ళీ మొదటికొచ్చినట్టు అయింది. సాహిత్య అకాడమీ తెలుగులో ఇచ్చే ఇతర పురస్కారాల్లోనూ ఈ ధోరణే కనిపిస్తుంది. బాల సాహిత్య పురస్కారానికి 16 మందిలో ఇద్దరు (12.5శాతం), యువ పురస్కారానికి 15 మందిలో ముగ్గురు (20శాతం), అనువాద పురస్కారానికి 36 మందిలో ఏడుగురు (19శాతం) మాత్రమే మహిళా సాహిత్యవేత్తలు ఎంపికయ్యారు.

బయటకు కనిపించే గణాంకాలను దాటి కాస్త లోతుగా పరిశీలిస్తే అకాడమీ అవార్డుల ఎంపిక ప్రక్రియలో సైతం మహిళల పట్ల వ్యవస్థీకృత ఉదాసీనతే బయటపడుతోంది. 2018 నుంచి 2025 వరకూ ఎనిమిది సాహిత్య అకాడమీ పురస్కారాల షార్ట్‌లిస్టుల్లో 97 మంది రచయిత పేర్లు పరిగణనకు వస్తే అందులో మహిళలు పేర్లు పదే (8.25 శాతం). ప్రతీ ఏటా ముగ్గురు సాహిత్యవేత్తలను జ్యూరీలో సభ్యులుగా తీసుకుంటారు. షార్ట్‌లిస్ట్ నుంచి ఎవరికి పురస్కారం ఇవ్వాలనేది అకాడమీకి వారే సూచిస్తారు. 20132025 మధ్యలో 13 జ్యూరీల్లో 39 మంది సభ్యులు ఉంటే వారిలో నలుగురే (10 శాతం) మహిళలు. పైగా 13 సంవత్సరాల్లో పదేళ్ళు ఒక్క మహిళ కూడా లేకుండా జ్యూరీలు పూర్తిగా పురుషులతో నిండిపోయాయి.

తెలుగు సాహిత్య రంగంలో విస్తృతమైన, వైవిధ్యభరితమైన కృషిచేసిన మహిళలకు ఎందరికో ఈ పురస్కారం లభించలేదు. దశాబ్దాల క్రితమే మరణించిన తొలితరం వారి నుంచి హేమాహేమీలైన సమకాలీనుల దాకా ఎందరో అర్హులైన మహిళా రచయితలు ఉన్నా కనీసం కొందరి పేర్లు ప్రస్తావిస్తే ఈ లోటు ఎంత తీవ్రమైనదో, లోతైనదో తెలుస్తుందన్న ఉద్దేశంతో, వారు బాగా ప్రాచుర్యం చెందిన క్యాటగిరీల వారీగా కొన్ని పేర్లు ఇస్తున్నాను:కథలు ఆర్. వసుంధరాదేవి, కళ్యాణ సుందరీ జగన్నాథ్, భానుమతీ రామకృష్ణ, పి. సత్యవతి, పొత్తూరి విజయలక్ష్మి, సోమరాజు సుశీల, శివరాజు సుబ్బలక్ష్మి, ఎస్. జయ, నిడదవోలు మాలతి, బొమ్మ హేమాదేవి, గోగు శ్యామల, చాగంటి తులసి, కుప్పిలి పద్మ, వాడ్రేవు వీరలక్ష్మీదేవి, శీలా సుభద్రాదేవినవలలు బీనాదేవి (ఈ జంట రచయితల్లో భాగవతుల త్రిపుర సుందరమ్మ), తెన్నేటి లత, ముప్పాళ్ళ రంగనాయకమ్మ, కె. రామలక్ష్మి, యద్దన పూడి సులోచనారాణి, పి. శ్రీదేవి, వాసి రెడ్డి సీతాదేవి, సి. సుజాత, పోలాప్రగడ రాజ్యలక్ష్మి, జలంధర.కవిత్వం జయప్రభ, కొండేపూడి నిర్మల, మహెజబీన్, రేవతీదేవి, ఇంద్రగంటి జానకీబాల, విమల, పాటిబండ్ల రజని, జూపాక సుభద్ర, అయినంపూడి శ్రీలక్ష్మి, అనిశెట్టి రజిత, చల్లపల్లి స్వరూపరాణి, చక్రవర్తుల లక్ష్మీనర్సమ్మ, గీతాంజలి...సాహిత్య విమర్శ, పరిశోధన నాయని కృష్ణకుమారి, ముదిగంటి సుజాతారెడ్డి, పి. యశోదారెడ్డి, సి. మృణాళిని, మైథిలీ అబ్బరాజు, జొన్నవాడ రాఘవమ్మ, ముక్తేవి భారతి, రావి ప్రేమలత, కొండపల్లి నీహారిణి, కె. మలయవాసిని వీళ్ళే గాక అర్హులైనవారు ఇంకెందరో ఉన్నారు. ఎంత విలువైన కృషి పురస్కారానికి నోచుకోకుండా ఉండిపోయిందో తెలుసుకోవడానికి ఈ ఉదాహరణలు సరిపోతాయి. అకాడమీ పురస్కారాల నియమ నిబంధనలూ, సాంకేతికాంశాలు అర్హులైన మహిళా రచయితలకు పురస్కారం రాకుండా అడ్డుపడి వుంటుందని భావించడానికైనా వీల్లేనంత విస్తృతంగా ఈ జాబితా ఉంది. తెలుగు సాహిత్యంపై విస్మరించే వీల్లేని ముద్ర వేసిన తొలితరానికి చెందిన సుప్రసిద్ధ మహిళా రచయితల్లో పలువురు మరణించడంతో సాహిత్య అకాడమీ పురస్కారం వారిని అందుకోకుండా ఉండిపోయిందన్న లోటు అలానే ఉండి పోతుంది. పురస్కారం పొందిన రచనలు పలు భారతీయ భాషల్లోకి అకాడమీ అనువదింపజేసి ప్రచురించింది. ఎంతటి విలువైన సాహిత్యాన్ని తోటి భాషల వారు చదివే అవకాశం లేకపోయిందో చూస్తే ఈ పరిణామం వల్ల జరిగిన ఆపర్చునిటీ కాస్ట్ (అవకాశాల నష్టం) తెలుస్తుంది. అయితే, జీవించి ఉన్న దిగ్గజ మహిళా రచయితలకు, యాక్టివ్‌గా రచనలు చేస్తున్న ఇప్పటితరంవారినీ గుర్తించడం ద్వారా ముందడుగు వేయాలి. అయితే, ఇదేదో తెలుగుకే పరిమితమైన సమస్య అనో, సాహిత్య అకాడమీకే పరిమితమైన అంశమనో అనుకోనక్కరలేదు. సూరజ్ జాకోబ్, విమల విశ్వనాథ్ చేసిన పరిశోధన ప్రకారం 2016 నాటికి అన్ని భాషలూ కలిపి 8.1 శాతం సాహిత్య అకాడమీ పురస్కారాలు మాత్రమే మహిళలకు లభించాయి. ఇంగ్లీష్ (25 శాతం), అస్సామీస్ (18 శాతం), సింధీ (13 శాతం), మలయాళం (11 శాతం) వంటి భాషలు కొద్దిగా మెరుగైన స్థితిలో ఉన్నాయి. జ్ఞానపీఠ్ పురస్కారం (13 శాతం) కూడా మహిళల ప్రాతినిధ్యంలో వెనుకబడే ఉండడం ఇది విస్తృతమైన వ్యవస్థాగత లోపం అనే గుర్తుచేస్తుంది. అయితే, సాహిత్య అకాడమీ మెయిన్ అవార్డుల్లో తెలుగు శాతం వీటన్నిటికన్నా కూడా తక్కువగా ఉండడం గమనార్హం.

## కుప్పంలో కీలక మార్పులు..

## ఇకపై అన్నీ తానేనన్న సీఎం చంద్రబాబు!

**కుప్పం టీడీపీ ఇంఛార్జి బాధ్యతల నుంచి కంచర్ల శ్రీకాంత్‌కు తొలగింపు**

**నియోజకవర్గ వ్యవహారాలు తానే చూసుకుంటానని ప్రకటించిన సీఎం చంద్రబాబు**

**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం**

**కంచర్ల శ్రీకాంత్ సేవలను రాష్ట్ర స్థాయిలో వినియోగించుకోవాలని నిర్ణయం**

సీఎం చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన చిత్తూరు జిల్లా కుప్పంలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు కుప్పం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇకపై కుప్పం నియోజకవర్గ వ్యవహారాలన్నీ తానే స్వయంగా చూసుకుంటానని పార్టీ నేతలకు స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కుప్పం నియోజకవర్గ టీడీపీ నేతలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కంచర్ల శ్రీకాంత్ అంశం చర్చకు వచ్చింది. వాస్తవానికి ఇంఛార్జి బాధ్యతల నుంచి తనను తప్పించాలని శ్రీకాంత్ గత కొంతకాలంగా అధిష్ఠానాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు.. ఆయన్ను బాధ్యతల నుంచి తప్పిస్తూ నిర్ణయం ప్రకటించారు. కంచర్ల శ్రీకాంత్ సేవలను రాష్ట్రస్థాయిలో వినియోగించుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే తాను కుప్పంలో పర్యటిస్తానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

కాగా, కంచర్ల శ్రీకాంత్ స్థానంలో అనంతపురం జిల్లాకు చెందిన మరో శ్రీకాంత్‌కు కుప్పం నియోజకవర్గ సమన్వయ బాధ్యతలు అప్పగించినట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన మార్గదర్శకత్వంలో పనిచేయాలని స్థానిక నేతలకు చంద్రబాబు సూచించినట్లు సమాచారం. మరోవైపు, కంచర్ల శ్రీకాంత్‌ను చంద్రబాబు తన వ్యక్తిగత సహాయకుడిగా (పీఏ) నియమించుకున్నారనే వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఈ నియామకాలపై పార్టీ నుంచి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

నంది పత్రిక
సోమవారం 08- 06 -2026

# యోగాతో ఆరోగ్యవంతమైన స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యం





## నంద్యాలలో ఘనంగా ప్రారంభమైన యోగాంధ్ర - 2026

### ప్రతి ఒక్కరూ యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

### ప్రతి ఇంటా యోగా.. ప్రతి మనిషికి ఆరోగ్యం - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, జూన్ 07(నంది పత్రిక):-**

"యోగాంధ్ర-2026" ద్వారా ప్రతి ఒక్కరిలో యోగా పట్ల అవగాహన పెంచి, ఆరోగ్యవంతమైన స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఆదివారం ఉదయం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన యోగాంధ్ర2026 కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు నిర్వహించిన యోగా ప్రదర్శనలను పరిశీలించి, విద్యార్థులు, యువత, అధికారులు, ప్రజలతో కలిసి యోగా సాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర-2026 కార్యక్రమం జూన్ 7 నుంచి జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు 14 రోజులపాటు నిర్వహించబడుతుందని తెలిపారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, అది శారీరక, మానసిక, భావోద్వేగ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే జీవన విధానమని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం, సరైన ఆహార నియమాలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు ఆయుర్దాయాన్ని కూడా పెంచుకోవచ్చని చెప్పారు. యోగా వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరిగి, వ్యక్తిలో ఉల్లాసం, ఉత్సాహం, కార్యదీక్ష మెరుగుపడతాయని వివరించారు. పాఠశాల విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాంధ్ర-2026 కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి గల వారు యోగాంధ్ర పోర్టల్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా ద్వారా శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు జిల్లాలోని ప్రతి మండలంలో యోగా శిక్షణ అందిస్తారని తెలిపారు. ఒక్కో ట్రైనర్ సుమారు 50 మందికి 14 రోజులపాటు యోగా సాధనపై శిక్షణ ఇవ్వనున్నారని చెప్పారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భారీ స్థాయిలో సామూహిక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి జిల్లా, మండల స్థాయిల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. యోగాంధ్ర-2026 కార్యక్రమం విజయవంతానికి కృషి చేస్తున్న యోగా గురువులు, మాస్టర్ ట్రైనర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆయుష్ డాక్టర్, డీఎస్‌డీఓ, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, యువత మరియు తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, యోగా శిక్షకులు, విద్యార్థులు, యువత మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యోగా దినచర్యలో భాగస్వామ్యం కావాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా

### ఒంటిమిట్టలో ఉత్సాహవంతంగా ప్రారంభమైన 12వ ప్రపంచ యోగా దినోత్సవ పక్షోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం



**ఒంటిమిట్టబ్యూరో చీఫ్ , జూన్ 7 నంది పత్రిక** యోగా తోనే.. సర్వ మానవాళికి ఆరోగ్య యోగం సిద్ధిస్తుందని.. దైనందిన జీవితంలో యోగా భాగస్వామ్యం కావాలని.. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా పిలుపునిచ్చారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. ఆదివారం ఒంటిమిట్ట కోదండరామ స్వామి దేవస్థాన ప్రాంగణంలో యోగాంధ్ర పక్షోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేసీ డా. నిధి మీనా తోపాటు రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ డా.నిధి మీనా మాట్లాడుతూ.. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "యోగా పక్షోత్సవాలు" నేటి నుంచి మొదలైందన్నారు. "యోగాంధ్ర క్యాంపెన్ -2026" లో భాగంగా జూన్ 7వ నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న ఈ పక్షోత్సవాల్లో.. యోగా చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. యోగా పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈరోజు నుంచి జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు.ప్రాచీనకాలం నుండి యోగా సాధనతో.. ఎందరో మునులు, ఋషులు, యోగులు తపోనిష్ట సమయంలో.. అనారోగ్యాలు దరిచేరకుండా యోగాసనాలు, ప్రాణాయామాలు చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని తమ సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతలకు యోగ మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. సబ్ కలెక్టర్ భావన మాట్లాడుతూ.. నేటి ఉరుకులు, పరుగుల జీవనంలో.. చదువులు, ఇళ్లలో పనులు, ఆఫీసుల్లో ఒత్తిళ్ల కారణంగా ఎంతో మంది అనేక శారీరక, మానసిక ఆరోగ్య రుగ్మతలను ఎదుర్కొంటున్నారన్నారు. వీటన్నింటినీ జయించి సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే సులభతరమైన ఆరోగ్య సూత్రం యోగా మాత్రమే అన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రోజులో కొంత సమయాన్ని వ్యాయామం, యోగా, ధ్యానం కోసం కేటాయించాలని కోరారు. అనంతరం జేసీ, సబ్ కలెక్టర్ యోగాసనాలు వేసి అందరిలోనూ స్ఫూర్తి నింపారు. అలాగే వివిధ శాఖల జిల్లా అధికారులు కూడా జేసీ తోపాటు యోగాసనాలు వేశారు. యోగామాస్టర్ లు ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో ప్రశాంతి కేఎంసి అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, జివిస్డబ్ల్యూ జిల్లా అధికారి మైథిలీ, జిల్లా అధికారులు, ఆయుష్ సిబ్బంది, యోగా శిక్షకులు ప్రసాద్ బృందం, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాలలో 'ఫిట్ ఇండియా' సైకిల్ ర్యాలీ, ఫిట్‌నెస్‌పై ప్రజలకు అవగాహన





**నంద్యాల క్రైం, జూన్07(నంది పత్రిక):-** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఫిట్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లాలో సరికొత్త ఉత్సాహంతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) యుగంధర్ బాబు నేతృత్వంలో ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం అత్యంత విజయవంతంగా సాగింది. నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ బొమ్మలసత్రం జంక్షన్ మీదుగా క్రాంతినగర్, రైతు నగర్ వరకు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. అడిషనల్ ఎస్పీ స్వయంగా సైకిల్ తొక్కుతూ ర్యాలీని ముందుండి నడిపించారు. ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో పోలీస్ అధికారులు, సిబ్బంది, యువకులు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం లేదా సైక్లింగ్ చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. మారుతున్న జీవనశైలిలో శారీరక శ్రమ లోపించడం వల్ల వస్తున్న ఆరోగ్య సమస్యలపై యువతకు, ప్రజలకు ఈ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించామన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఫిట్‌నెస్‌ను ఒక భాగం చేసుకోవాలని, వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలు, సైక్లింగ్ వైపు మొగ్గు చూపాలని పోలీసులు పిలుపునిచ్చారు. నగర వీధుల్లో సాగిన ఈ సైకిల్ ర్యాలీకి ప్రజల నుండి, ముఖ్యంగా క్రాంతి నగర్, రైతు నగర్ వాసుల నుండి విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి...

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి....

**నంద్యాల క్రైం, జూన్07(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని, పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.



# బేతంచెర్లలో అంతర్జాతీయ యోగా దినోత్సవము.

### స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ బేతంచెర్ల.

**బేతంచెర్ల జూన్ 7 ( నంది పత్రిక )..** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు, ఉన్నతాధికారులు మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు, కేంద్ర మాజీ మంత్రి డోన్ నియోజక వర్గం శాసన సభ్యులుకోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి సూచనల మేరకు, బేతంచర్ల నగర పంచాయతీ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నగర పంచాయతీ కార్యాలయం నందు, కమిషనర్ డి. హరి ప్రసాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకను జరపడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ, ప్రతిరోజు యోగా చేయటం వలన, మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని, ఆరోగ్యమే మహాబలం,యోగా వల్ల శారీరక ఆరోగ్యం మెరుగు పడటంతో పాటు, మానసిక ప్రశాంతత,ఏకాగ్రత పెరుగుతాయని పేర్కొన్నారు. రోజువారీ విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగ పడుతుందని ట్రైనర్లు వివరించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవము ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ యోగాను, తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఒక శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు.అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని చెత్తను కాలువలో వేయకూడదని ప్లాస్టిక్ రహిత బేతంచర్ల మన వల్ల సాధ్యమని వివరించారు మరియు పచ్చదనం పరిశుభ్రత మరియు ఇందన కాలుష్యాన్ని తగ్గించి,చెట్లను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఏడి రామసుబ్బారెడ్డి నగర స్వచ్ఛ ఆంధ్ర -పంచాయతీ కార్యాలయ సిబ్బంది మరియు పారిశుద్ధ కార్మికులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పాల్గొన్నారు.



# స్విమ్మింగ్ పూల్ గా మారిన పశువుల తొట్టి




**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 7:** పశువుల తొట్టి కాస్త పిల్లల పాలిట స్విమ్మింగ్ పూల్ గా మారిపోయింది. వేసవి తాపంతో అల్లాడిపోతున్న పిల్లలు పశువుల తొట్టిలో స్నానాలు చేస్తూ సేద తీరుతున్నారు. బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సమీపంలో సచివాలయం టు వద్ద వేసవిలో పశువుల దాహార్తి తీర్చేందుకుగాను నీటి తొట్లను నిర్మించారు. పశువుల దాహార్తి సంగతి పక్కన పెడితే, పిల్లల పాలిట స్విమ్మింగ్ పూల్ గా మారిపోయింది. ప్రతిరోజు పిల్లలు ఈ తొట్టిలో స్నానాలు చేస్తూ కే రింతలు కొడుతున్నారు. మండలంలో గత మూడు రోజులు పగలు వేడి ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్నారు. సాయంత్రం సమయంలో ఒక మోస్తరుగా వర్షాలు కురుస్తూ ఉండటంతో ప్రజలు సేద తీరుతున్నారు. ఆదివారం సాయంత్రం కూడా అరగంట పాటు బండి ఆత్మకూరులో వర్షం కురిసింది. అయినప్పటికీ రాత్రిపూట కూడా ప్రజలు ఒక్క పూతలతో అల్లాడిపోతున్నారు. ఆదివారం నాటికి రోహిణి కార్తీ సమయం పూర్తి అవ్వడంతో, సోమవారం నాడు మృగశిర కార్తి ప్రవేశిస్తున్న కారణంగా వాతావరణం చల్లబడే అవకాశం ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

## ఉచిత మొక్కల పంపిణీకి నర్సరీ ప్రారంభించిన రాజా గ్రీన్ యోగా చారిటబుల్ ట్రస్ట్

### వేలాదిగా చెట్లు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 7నంది పత్రిక** ఆళ్లగడ్డ మండల పరిధిలోని మర్రిపల్లె సమీపంలో ఉన్న గోడౌన్ శ్రీనివాస్ రెడ్డి సహకారంతో చుట్టుపక్కల పరిసర ప్రాంత ప్రజలకు రైతన్నలకు ఉచితంగా పండ్ల మొక్కలు,పూల మొక్కలు అందజేయాలనే లక్ష్యంతో రాజా గ్రీన్ యోగ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు యోగా గురువు ధ్యానం ఆధ్యాత్మిక టీచర్ శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి లు మొక్కలనర్సరీని ఆదివారం నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల కో కన్వీనర్ పత్తి పాపిరెడ్డి, ఆర్ కృష్ణాపురం మాజీ సర్పంచ్ గోపిరెడ్డి వెంకట శివారెడ్డి, రఘునాథ్ రెడ్డిలు హాజరై రైతు సోదరులకు మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కాలుష్య రహిత సమాజాన్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ప్రకృతి పర్యావరణాన్ని రక్షించి చెట్లు నాటుదాం ఆరోగ్యంగా ఉందాం అనే నినాదంతో ఈ ప్రాంతంలో ఉచిత నర్సరీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి రైతు సోదరులకు ఆధార్ కార్డు పై ఉచితంగా మూడు మొక్కలను అందజేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు ఉచితంగా మొక్కలు కావలసినవారు పొందవచ్చు అన్నారు. ఈ ఉచిత నర్సరీలో పండ్ల మొక్కలు, పూల మొక్కలు సపోటా చిని నిమ్మ పనస నేరేడు మామిడి కొబ్బరి దానిమ్మ గులాబీ చామంతి మందారం మల్లెపువ్వు సంపంగి తదితర పూల మొక్కలు పండ్ల మొక్కలు అందించడం జరుగుతుందన్నారు. రాజా గ్రీన్ యోగా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆధ్యాత్మిక గురువు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్ రెడ్డి, మర్రి పల్లె కృష్ణాపురం తదితర గ్రామ ప్రజలు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు

## రహదారి భద్రతే కుటుంబ రక్షణ.. డ్రైవర్లకు ఎన్.హెచ్.ఏ.ఐ కీలక సూచనలు

### 32వ రహదారి భద్రత ఉత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు

### హెల్మెట్ , సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి

### ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి

### 40 వ జాతీయ రహదారి అధికారులు

**శిరివెళ్ల :: (నంది పత్రిక)** 32వ రహదారి భద్రత ఉత్సవాల్లో భాగంగా జాతీయ రహదారి 40పై ప్రయాణించే వాహనదారులు , ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ( ఎన్‌హెచ్ఏఐ ) , రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌వే ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్ఈపీఎల్) ఆధ్వర్యంలో శిరివెళ్ళ మెట్టపై డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. రహదారి భద్రత మీ భద్రత , మీ కుటుంబానికి రక్ష అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు డ్రైవర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు కరపత్రాలు పంపిణీ చేసి హెల్మెట్ , సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని వివరించారు. నిర్ణీత వేగ పరిమితులను పాటించడం , మలుపులు తిరిగే సమయంలో ఇండికేటర్లను ఉపయోగించడం , చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తోనే వాహనాలు నడపాలని సూచించారు. పాదచారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు జనావాస ప్రాంతాల్లో నెమ్మదిగా వాహనాలు నడపాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం , డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడడం , రాంగ్‌రూట్ లో ప్రయాణించడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని హెచ్చరించారు. అలాగే ఆటోలు , జీపుల్లో ఓవర్‌లోడింగ్ చేయరాదని , జాతీయ రహదారులపై ధాన్యాలు ఆరబెట్టడం , వాహనాలను నిర్లక్ష్యంగా నిలిపివేయడం వంటి చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు. ఏదైనా సహాయం కోసం , రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో హైవే పెట్రోలింగ్ , కంట్రోల్ రూమ్ నంబర్లను హ్రూ -1. 9100079985 , హ్రూ - 2. 9100079986 , హ్రూ - 3. 7036500054 , హ్రూ - 4. 9618030009 సంప్రదించి సమాచారం ఇవ్వాలన్నారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని , నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కౌన్సెలింగ్‌తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# యోగాతో ఆరోగ్యం పదిలం

### - డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు



**కొత్తపల్లి - నంది పత్రిక :** యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు సూచించారు. స్థానిక ఎంపీడీవో సమావేశ భవనం నందు ఆదివారం యోగేంద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా వలన మానసిక ఆరోగ్యం సక్రమంగా ఉంటుందన్నారు. అనారోగ్యాలు మా దరికి చేరామన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సమయాలలో గంటసేపు వరకు యోగాసనాలు వేయాలని సూచించారు. యోగా వలన మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం, బరువు నియంత్రణ, శ్వాస వ్యవస్థ మెరుగుదల వంటి ప్రయోజనాలు లభిస్తాయన్నారు . యోగా చేయడం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. అనంతరం యోగాసనాలు వేసి యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది, స్వచ్ఛభారత్ కార్మికులు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కొత్తపల్లి - నంది పత్రిక:** మండల కేంద్రమైన కొత్తపల్లి లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజున పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో పూర్వపు విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 2004 - 2005 సంవత్సరమునకు సంబంధించి పూర్వపు విద్యార్థులంతా కలిసి తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం అప్పటి పాఠశాల తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువుల వల్ల మంచి ఉన్నత స్థానాలలో ఉన్నామని పూర్వపు విద్యార్థులు ఉపన్యాసమిచ్చారు. తాము కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తున్నారు అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాను చదువు చెప్పిన విద్యార్థులు ఉపాధ్యాయులను గుర్తుంచుకొని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. గురువులను గుర్తుచేసుకొని ఈ రోజుల్లో మరొకసారి విద్యార్థులు గురువులను గుర్తించడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు ఉన్నారు

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం.



**రుద్రవరం ప్రతినిధి జూన్ 07 (నంది పత్రిక):** యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో2026 యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం మాస్టర్ ట్రైనర్ అయినటువంటి నీరజ యోగ యొక్క ప్రాముఖ్యతలు మరియు ఆసనములు చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎల్ వి రంగనాయకులు, మండల స్థాయి అధికారులు డిప్యూటీ ఎంపీడీవోలు, పరిపాలన అధికారి, పంచాయతీ అభివృద్ధి అధికారులు మండల పరిషత్ సిబ్బంది ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**నంద్యాల, జూన్ 07(నంది పత్రిక):-** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో నేడు (సోమవారం)న జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాలు, మండల కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమ సమయాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను నేరుగా సమర్పించడంతో పాటు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా, దాఖలు చేసిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు ముందుగా తమకు సంబంధించిన మండల, డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో అధికారులకు వినతులు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలనే జిల్లా స్థాయి వేదికకు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

## సొంత ఖర్చులతో పొలాల రస్తా మరమ్మత్తులు చేసుకుంటున్నరైతన్నలు.



**సిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామాల రైతులు సొంత ఖర్చులతో పొలం ఆయకట్టు మరమ్మతులు చేసుకుంటున్నారు. సిరివెళ్ల మజారా గ్రామం కొట్టాలపల్లి మౌలిక వసతులతో పాటు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడంతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న మౌలిక వసతులు చేపట్టకపోవడంతో రైతన్నలు సొంత ఖర్చులతో రహదారి బాగు చేసుకోవడం జరుగుతున్నదని కొట్టాలపల్లి గ్రామాల రైతులు తెలియజేశారు. ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ మజారా గ్రామం పై చిన్నచూపు చూడడం పట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని దశాబ్దాల కాలం నుండి పొలాల రస్తాలు గుంతల మయంగా మారి ధాన్యం ఇళ్లకు తెచ్చుకోవాలన్నా ఎరువుల బస్తాలు పొలాలకు తీసుకొని పోవాలన్న అష్ట కష్టాలు పడుతున్నామని ఆయా గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలోని కొందరు రైతులు సొంత ఖర్చులు వెచ్చించుకొని పోలాలకు వెళ్లే రస్తాలను మరమ్మతులు చేసుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా కొట్టాలపల్లి పొలిమేర పరిధిలో ఉన్నటువంటి రెవెన్యూ సర్వే నెంబర్లు గల భూమిపై ఇతర గ్రామాల పెత్తనం ఏమిటని వారు ప్రశ్నించారు. తమ గ్రామంలో సెంటు సాగు భూమి లేని వారు నివసించేందుకు సొంత స్థలం లేని పేదలు ఉన్నారని తమ గ్రామ పరిధిలో ఉన్నటువంటి వంక వెంబడి ముళ్ళ పొదలు బలమైన మొద్దులు వృక్షాలు తొలగించి సాగు చేసుకునేందుకు అర్హులైన పేదలు ఉన్నారని కొట్టాలపల్లె గ్రామస్తులు తెలియజేశారు. కొట్టాలపల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ డిమాండ్ చేస్తున్న మరో మజారా గ్రామం లో కలపవద్దని అధికారులకు అర్జీలు ఇచ్చిన గ్రామస్తులు తమ గ్రామంలోని ప్రభుత్వ రెవెన్యూ భూములపై పెత్తనం ఏమిటని వారు ఘాటుగా విమర్శించారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ సమీపించినందున ప్రభుత్వం స్పందించడానికి సమయం పడుతుందని భావించి అధిక లోతు గుంతల మయంగా మారిన పొలాల రస్తాలను వంకలోని ఇసుకతో గుంతలు చదును చేసుకుంటూ అధికవ్యన్ని భరిస్తున్నామని ఈ సందర్భంగా సారెడ్డి నరసింహారెడ్డి, సారెడ్డి ప్రతాపరెడ్డి, సారెడ్డి సుధాకర్ రెడ్డి, సారెడ్డి రంగారెడ్డి ఇతర రైతులు తెలియజేశారు.

# నేటి నుండి యాప్ ద్వారా ఎరువుల పంపిణీ

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 7:** 2026 సంవత్సరం ఖరీఫ్ సీజన్ గాను రైతులకు ఏపిఐ ఐఎంఎస్ యాప్ ద్వారా సోమవారం నాటి నుండి ఎరువుల విక్రయాలు ప్రారంభమవుతాయని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆదివారం సాయంత్రం తెలిపారు. రైతులు మొదటిగా రైతు కేంద్రం సిబ్బంది వద్ద తమ భూమి వివరాలను సరిగా ఉన్నాయో లేవో అని చూసుకొని, ఈ సీజన్లో ఏ పంట వేయబోతున్నారో వివరాలను ముందుగానే సిబ్బందికి తెలపాలని అన్నారు. తద్వారా ఇబ్బంది రైతుల వివరాలు ధృవీకరించి జాబితాను రైతు సేవా కేంద్రంలో ప్రదర్శన ఉంచుతారని ఏవో తెలిపారు. రైతులు ఎరువులను రైతు సేవా కేంద్రాలలో కొనుగోలు చేయాలన్న, ప్రైవేటు ఎరువుల దుకాణాలలో కొనుగోలు చేయాలన్న కూడా రైతు సేవ కేంద్రం సిబ్బంది జాబితాలో తమ పేరు ఉంటేనే ఎరువులు లభించే అవకాశం ఉంటుందని, రైతులందరూ స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందిని వ్యవసాయ సహాయకులను వెంటనే సంప్రదించాలని ఆయన సూచించారు. రైతు సేవా కేంద్రంలో ధృవీకరణ అనంతరం రైతులు రైతు సేవా కేంద్రంలో లేదా సొసైటీలో లేదా రైతులకు నచ్చిన ప్రైవేటు దుకాణాలలో ఎరువులను కొనుగోలు చేయవచ్చునని తెలిపారు.



# కులాల కతీతంగా శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం సేవలు

## నూతన మంచినీటి ఫిల్టర్ ప్లాంట్ ను ప్రారంభించిన శెట్టి విజయ్ కుమార్

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 7నంది పత్రిక** కర్నూలు రోపవారి సహకారంతో అహోబిలం బలిజ అన్న సత్రంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు.

కులమతాలకతీతంగా అన్ని రకాల సేవలు అందించడమే లక్ష్యమని శ్రీకృష్ణదేవరాయ బలిజ కాపు తెలగల,అన్నదాన సత్రం అధ్యక్షులు, సమాజ సేవకులు ప్రముఖ పారిశ్రామికవేత్త, శెట్టి విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని అహోబిలం పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీకృష్ణదేవరాయ బలిజ కాపు తెలగల అన్నదాన సత్రం లో అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్, ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు లు రోప ఆధ్వర్యంలో నూతన ఆర్వో ప్లాంట్ ను టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరిప్రసాద్, ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ప్రముఖ న్యాయవాది రామచంద్ర రావు, రోప సంస్థ అధ్యక్షులు చింతల రామకృష్ణ, సంస్థ కన్వీనర్ కోనేటి చంద్రబాబు, కోనేటి వెంకటేశ్వర్లు, రోప కర్నూలు కమిటీ సభ్యులు, ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు సీనియర్ న్యాయవాది జనసేన నాయకులు పత్తి సుబ్బరామిరెడ్డి, ఆళ్లగడ్డ జనసేన తాలూకా సమన్వయకర్త మైలేరి మల్లయ్య నూతన మంచినీటి ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించారు. త్వరలో బలిజ కళ్యాణమండపం పూర్తి చేసి బలిజలకే కాకుండా అన్నీ వర్గాల పేద కుటుంబాలకు కూడా అందుబాటులోకి తీసుకొస్తామని సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రోపా కోశాధికారి అంచ పెద్ద స్వామి, సభ్యులు మలిశెట్టి దివాకర్ రావు, పసుపులేటి జనార్ధన్, బుర్రా చంద్రమోహన్, లక్ష్మి నారాయణ, వీరేష్, ఎస్ చంద్రమోహన్, టిడిపి నేత గూడూరు సంజీవ రాయుడు, ఆలమూరు చెరువు ప్రెసిడెంట్ పత్తి బ్రహ్మయ్య, సత్రం మేనేజర్ పత్తి కృష్ణయ్య, నీలి రామారావు, శ్రీపతి ప్రసాద్, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, పేరూరు శ్రీనివాసులు, దేవా ఆంజనేయులు, రాటాల శ్రీనివాసులు, రాటాల ప్రసాద్, ఆవుల జగదీష్, పేరూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మను దర్శించుకున్న ఇందిరమ్మ



**సంజామల జూన్ 7నందిపత్రిక** సంజామల మండలం ఆకుమల్ల గ్రామం నందు వైభవంగా జరుగుతున్న శ్రీ చౌడేశ్వరీ దేవి జ్యోతులు మరియు శ్రీ పెద్దమ్మ తల్లి జాతర (దేవర) మహోత్సవ కార్యక్రమాల సందర్భంగా, గ్రామ పెద్దలు మరియు ప్రజల ఆహ్వానం మేరకు మంత్రి సతీమణి బీసి ఇందిరా రెడ్డి ఆదివారం గ్రామానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలి



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** : డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు డివైఎఫ్ఐ ఆదోని మండల కమిటీ సమావేశం మండల నాయకులు శ్రీకృష్ణ అధ్యక్షతన స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు.సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విస్తృతంగా ప్రచారం చేయాలని,సంబరాలు చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిస్తున్నారని అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లి కూటమి ప్రభుత్వం గొప్పతనం గురించి చెప్పాలని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తున్నారని అన్నారు. మరి ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ పరిస్థితి ఏమైందని దాని గురించి మాట్లాడకుండా మౌనం ఎందుకు వహిస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంటామని మాయమాటలు చెప్పారని. లక్షల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి అదిగో ఉద్యోగం ఇదిగో ఉద్యోగం అంటూ నిరుద్యోగులను మోసం చేయడం తప్ప ఒక్క పరిశ్రమ కూడా పెట్టిన పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పడం ఆపి నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయడానికి డివైఎఫ్ఐ పూనుకుంటుందని హెచ్చరించారు. సమావేశంలో మండల కార్యదర్శి వీరేష్ మండల నాయకులు చిరంజీవి, ఉసెని, గర్జప్ప, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పర్యటన.. పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ



**పోరుమామిళ్ల, జూన్ 7: (నంది పత్రిక )** పోరుమామిళ్ల పట్టణంలోని రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ నాగేంద్ర నివాసానికి ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆదివారం విచ్చేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కేంద్ర ప్రభుత్వం మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. అలాగే బద్వేల్ మార్కెట్ యార్డ్ ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. పార్టీ అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు, జిల్లా కార్యదర్శి పల్లంశెట్టి పండరి, బీజేవైఎం నాయకుడు మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శంఖవరంలో భక్తి సందడి.. ఘనంగా మహోత్సవ వేడుకలు

## ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలకు 41 రోజులు పూర్తి.. ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



**కలసపాడు జూన్ 7: (నంది పత్రిక )** కడప జిల్లా,కలసపాడు మండలం శంఖవరం గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత శ్రీ రామచంద్ర స్వామి, శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ధ్వజస్థంభం, కళశం, పోలేరమ్మ, పోతురాజు స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడి 41 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గ్రామ పెద్దలు, వైఎస్సార్సీపీ యువ నాయకుడు దేశాయి చరణ్ రెడ్డి ఆహ్వానం మేరకు వైఎస్సార్ కడప జిల్లా పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, వైఎస్సార్సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి తదితర నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేశాయి చరణ్ రెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఆధ్యాత్మికత, సంప్రదాయం, గ్రామీణ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన శంఖవరం మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.



# యోగాతో మానసిక ప్రశాంతతతో పాటు ఒత్తిడి దూరం

## ఆకాంక్ష యోగా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత యోగా సేవలు అభినందనీయం....



**నంద్యాల క్రైం, జూన్07(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నంద్యాల ఆకాంక్ష యోగా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో యోగా యొక్క ప్రాధాన్యతను మరియు అది మానవ జీవితంపై చూపే సానుకూల ప్రభావాన్ని వివరించారు. యోగా చేయడం వల్ల కేవలం శారీరక దృఢత్వమే కాకుండా, మానసిక ఉల్లాసం, ప్రశాంతత లభిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు. నిత్యం యోగా సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి (స్ట్రెస్) తగ్గి, కోపం అదుపులోకి వస్తుందని.. తద్వారా కుటుంబాలలో, సమాజంలో వచ్చే ఎన్నో సమస్యలు మరియు గొడవలు ముందే సమసిపోతాయని అభిప్రాయపడ్డారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే భార్యాభర్తల గొడవలు మరియు కౌన్సిలింగ్ కేసులను ప్రస్తావిస్తూ.. మహిళలతో పాటు పురుషులు కూడా యోగాను అలవర్చుకుంటే ఇలాంటి గొడవలు తగ్గుముఖం పడతాయని, తద్వారా పోలీసుల పనిభారం కూడా సగం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత 28 సంవత్సరాలుగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఉచితంగా యోగా సేవలు అందిస్తున్న ఆశా కృషిని ఎస్పీ ప్రత్యేకంగా కొనియాడారు. పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబాలకు కూడా యోగా ఎంతో అవసరమని, ఈ సేవా కార్యక్రమాలను ఇలాగే ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం జావళి ఆల్ఫోన్స్ మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనశైలిలో కుటుంబ సమస్యలు, పని ఒత్తిడి (వర్క్ ప్రెషర్) వల్ల ప్రతి ఒక్కరిలో మానసిక ఒత్తిడి (స్ట్రెస్), ఆరోగ్య సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, వీటన్నింటికీ యోగా ఒక అద్భుతమైన పరిష్కారమన్నారు. యోగా సాధన చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందన్నారు. ఎలాంటి ప్రత్యేక పరికరాలు అవసరం లేకుండా, అన్ని వయసుల వారు తమ ఇంట్లోనే ఉంటూ లభ్యమయ్యే స్థలంలో సులభంగా యోగాను ప్రాక్టీస్ చేయవచ్చు. ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకుని, తమ జీవితాల్లో సానుకూల మార్పులను (పాజిటివ్ చేంజ్) ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా విశిష్టతను తెలిపే నాటిక (స్కిట్) అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యోగా సమితి సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక సమావేశంలో హిందూ సంఘాలు

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు నగరంలో బుధవారపేట కేశవ మెమోరియల్ స్కూలు నందు రౌండ్ టేబుల్ సమావేశం ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ముక్కుసుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించారు సమావేశ ముఖ్య అతిదిగా సామాజిక సమరసత వేదిక రాష్ట్ర అధ్యక్షులు మన్మధరావు విచ్చేశారు ప్రమోద్ చక్రవర్తి ప్రతాప్ బిజెపి నాయకులు వేల్పుల గోపాల్ మాట్లాడుతూ వివిధ ఆధ్యాత్మిక సంఘాలు కుల సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు యూపీఏ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికలుకు సవరణను కూడ తీసుకువచ్చింది. 2006లో మార్చి 10వ తేదీన కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రాజ్యాంగం ఇచ్చిన హక్కును గత 56 సంవత్సరాలుగా అమలులో ఉన్న హక్కును కూడ ఎస్సీ వర్గాలకు లేకుండా చేశారు. యూపీఏ ప్రభుత్వం చేపట్టిన దళిత వ్యతిరేక చర్య వెనుక దాగివున్న కుట్రలను దళితులు అర్థం చేసుకోవాలి. క్రైస్తవుల నుండి అస్పృశ్యతను ఎదుర్కొంటున్న దళిత హిందువులు షెడ్యూల్ కులాలు దళిత క్రైస్తవులు తోటి షెడ్యూల్ కులాల హిందువులను విగ్రహారాధికులు అంటూ అన్యులు అంటూ సైతానులంటూ వీరి పట్ల మరొక రకమైన అస్పృశ్యతను పాటిస్తున్నారు దళిత క్రైస్తవులు తమ ఇంటిని హిందూ దళితులకు ఏ పరిస్థితుల్లోనూ అద్దెకు ఇవ్వక నిరాకరిస్తున్నారు. విదేశాల నుండి క్రైస్తవులకు వస్తున్న కోట్లాది రూపాయలు క్రైస్తవులకు మాత్రమే ఉద్దేశించబడినవి. క్రైస్తవ సేవా సంస్థల్లో పేద దళిత హిందువులకు స్థానమే లేదు ఎస్సీ హిందువులు దళిత క్రైస్తవుల పట్ల విపక్షక చిన్న చూపుతో చూడకపోయినా దళిత క్రైస్తవులు మాత్రం తమ ఆధిపత్య ధోరణి అడుగడుగున వ్యక్తం చేస్తున్నారు. దళిత క్రైస్తవులను బిసి కోటాలోనే కొనసాగించాలి. కాకా కాలేల్కర్ కమిషన్ నుండి 1970 మండల కమిషన్ వరకు వివిధ కమిషన్లు 1968 అనంతరం కమిషన్ నివేదిక, 1982 మురళీధర్ రావు కమిషన్ నివేదిక దళిత క్రైస్తవులకు బీసీ జాబితాలో రిజర్వేషన్లు ఇవ్వాలని సూచిస్తున్నాయి. మండల కమిషన్ దళిత క్రైస్తవలకు 1% బీసీసీ కోటాలో రిజర్వేషన్లు ఇప్పటికే పొందుతున్నారు. ఇది కాక క్రైస్తవ మైనారిటీలుగా రాజ్యాంగం పరంగా అనేక నదుపాయాలను పొందుతున్నారు. కోట్లాది విదేశీ నిధులు క్రైస్తవ ప్రజలకు ఉద్దేశించినవే. రాజ్యాంగంలో పేర్కొన్న అధ్యక్ష ప్రకటన 1950 నిర్వచనానికి వ్యతిరేకంగా 1993 ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ బీసీ కులాల సర్టిఫికెట్ల మంజూరు రెగ్యులైజేషన్ చట్టానికి వ్యతిరేకంగా అనేకమంది దళిత క్రైస్తవులు షెడ్యూల్ కులాలకు చెందాల్సిన రిజర్వేషన్లను అక్రమంగా పొందుతున్నారు. నకిలీ కుల సర్టిఫికెట్లపై తక్షణమే పరిశీలన చేయాలి శతాబ్దాలుగా అంటరానితనానికి గురైన షెడ్యూల్ కులాల ప్రజలు సామాజిక సమానతకు, ఆర్థిక అభివృద్ధి కొరకు భారత రాజ్యాంగం ప్రత్యేక హక్కులను రిజర్వేషన్లను కల్పించింది ఈ ప్రయోజనాలను చూసి అసూయతో అనేకమంది షెడ్యూల్ కులాలకు చెందిన వారు నకిలీ కుల సర్టిఫికెట్లతో ఎస్సీ కులాల రిజర్వేషన్లను అక్రమంగాఅనుభవిస్తున్నారు. భారత రాజ్యాంగం అధ్యక్ష ప్రకటన 1950 ద్వార ఎస్సీ కులాలు ఎవరు అన్న విషయాన్ని స్పష్టంగా నిర్వహించింది. 1993లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నకిలీ కుల సర్టిఫికెట్ల మంజూరును ఆపడం కోసం 1993 ఎస్సీ ఎస్టీ బీసీ కుల సర్టిఫికెట్లు మంజూరు రెగ్యులేషన్ చట్టం తెచ్చింది. అయినా రాజ్యాంగం నిర్వచనాన్ని 93 చట్టానికి వ్యతిరేకంగా ఎస్సీ కులాలు కానీ ఇతర కులస్తులు, దళిత క్రైస్తవులు ఎస్సీ కులాల సర్టిఫికెట్లను రాజకీయ ఒత్తిడితో ప్రభుత్వ అధికారుల అండదండలతో పొంది ఎస్సీ కులాల రిజర్వేషన్లను అక్రమంగా పొందుతున్నారు ఇలాంటి వ్యక్తులను గుర్తించి ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు వారు పొందిన సర్టిఫికెట్లను రద్దు పరచి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో చిన్న పెంచులయ్య దేవరపోగు మద్దిలేటి ఉరుకుంద మాసుమన్న నాగరత్నమయ్య పెద్దపాడు మద్దిలేటి శ్రీనివాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ





**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 7నంది పత్రిక** ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్బు కార్యాలయం నందు రోటరీ ఫౌండేషన్ డిస్టిక్ గ్రాంట్ ద్వారా, దాదాపు 40 వేలు విలువ గల ఐదు కుట్టుమిషన్లను పట్టణానికి చెందిన నిరుపేద మహిళలైన సుధారాణి, చౌడేశ్వరి, శివలక్ష్మి, సరస్వతి,ఫాతిమా బేగం, లకు ఉచితంగా అందజేశారు, మహిళల ఆర్థిక పురోగతి దృష్టిలో ఉంచుకొని కుటుంబ పోషణలో భాగస్వాములై చేయూతనందించే దిశగా వి నియోగించుకుంటారన్న సదుద్దేశంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కుట్టు మిషన్లను సోదరీమణులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా క్లబ్బు సభ్యులు కోరారు, ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు పోలేపల్లె. సత్యనారాయణ, సెక్రటరీ బైసాని రవి ప్రకాష్, ఫాస్ట్ ప్రెసిడెంట్ , విశ్రాంతి ప్రిన్సిపాల్, శంకర్ రెడ్డి, బ్యాంకుబాలిరెడ్డి డాక్టర్ ఏవి రామసుబ్రహ్మణ్యం, బ్యాంకు సుబ్బారెడ్డి, మాటీవీ ప్రసాద్, శబరిష్ సత్యం, మల్లేశ్వర్ రెడ్డి, లాయర్ సుబ్బారెడ్డి, చంద్ర సేన, రత్నరాజు , ఇన్నర్ విల్ ప్రెసిడెంట్ కవిత, సెక్రటరీ బైసాని ఉమామహేశ్వరి, గీత, సుబ్బలక్ష్మమ్మ, లావణ్య, అనసూయ, రమాబాయి, అనురాగ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు పోలే పల్లె సత్యనారా యణ, తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుగారైన విశ్రాంతి ప్రిన్సిపాల్ రోటరీ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డిని శాలవతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. అలాగే విన్నర్ వీల్ క్లబ్ మహిళా సభ్యులు పూలమాలలు శాలువతో సన్మానించారు. తనను సన్మానించిన రోటరీ క్లబ్ సభ్యులందరినీ కృతజ్ఞతలు తెలిపారు.

# స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ పై అవగాహన కార్యక్రమం.



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** : ఆదోని నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ఆదోని టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా యువ నాయకులు సిద్ధార్థ నాయుడు క్లస్టర్లు, యూనిట్ సభ్యులకు వివరిస్తున్నారు. ఈ నెల 14వ తేదీ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ కార్యక్రమంపై పార్టీ నాయకులు, క్లస్టర్ సభ్యులు, యూనిట్ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఆదోని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి స్పెషల్ రివిజన్ పై వివరించారు తెలిపారు. ప్రతి గ్రామం, వార్డులో అర్హులైన ఓటర్ల పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని నాయకులు సూచించారు. స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ ద్వారా ఓటరు జాబితాలో ఉన్న లోపాలను సరిదిద్దే అవకాశం ఉంటుందని, మరణించిన వారి పేర్లు తొలగించడం, ఒకే వ్యక్తికి రెండు లేదా మూడు చోట్ల ఉన్న డూప్లికేట్ ఓట్లను తొలగించి ఒకే ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటారని వివరించారు.అలాగే క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ సభ్యులు, బూత్ కన్వీనర్లు చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మరో రెండు మూడు రోజుల్లో పి ఎల్ ఎ లకు కూడా ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై ఎలాంటి అపోహలు లేదా భయాలు అవసరం లేదని, ప్రజల ఓటు హక్కులను పరిరక్షించేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన పారదర్శక ప్రక్రియ ఇదని నాయకులు కు వివరించారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ సభ్యులు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, డైరెక్టర్లు, అనుబంధం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీలో భారీ చేరికలు : సంధ్య విక్రమ్ కుమార్



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కోడుమూరు నియోజవర్గం పరిధిలోని మూడు మండలాల ప్రజలు జనసేన పార్టీ నాయకులు సంధ్య విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ చేరికలు జరిగాయి ఇందులో బెలగల్ మండలం రంగాపురం గ్రామానికి చెందిన దానమన్న నేతృత్వంలో మరియు కోడుమూరు మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన రమేష్ రెడ్డి నేతృత్వంలో మరియు కర్నూలు మండలం పంచలింగాల పంచాయతీ స్కంద హోమ్స్ కు చెందిన గంగాధర్ నాయుడు నేతృత్వంలో సుమారు 50 కుటుంబాలు జనసేన పార్టీ బలోపేతాన్ని కోరుకుంటూ పవన్ కళ్యాణ్ ఆశయ సాధన లక్ష్యంగా సంధ్య విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు ఈ సందర్భంగా సంధ్య విక్రమ్ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు మీరంతా నడుం బిగించినందుకు జనసేన పార్టీలో మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనే లక్ష్యంగా జనసేన పార్టీ బలోపేతానికి మనమంతా కలిసికట్టుగా కృషి చేద్దామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ధర్మం పాటిస్తూ వచ్చిన ప్రతి స్థానాన్ని గెలిచి పవన్ కళ్యాణ్ కి కానుక ఇద్దామని చింతా సురేష్ నేతృత్వంలో మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని ఆయన పిలుపునిచ్చారు

## ఆకుమల్ల లో ఘనంగా అమ్మవారి జ్యోతులు దేవర మహోత్సవం

### అమ్మవారిని దర్శించుకున్న వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే కాటసాని, చల్లా విగ్నేష్ రెడ్డి

**సంజామల జూన్ 7నందిపత్రిక** సంజామల మండలం ఆకుమల్ల గ్రామంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు శ్రీ పెద్దమ్మ తల్లి గ్రామ జాతర చౌడేశ్వరి దేవి అమ్మవారి జ్యోతులను ఘనంగా నిర్వహించారు. జాతర, జ్యోతుల సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంంది,బంధువులు చుట్టాలతో గ్రామంలో సందడి నెలకొంంది. గ్రామ దేవత పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని గ్రామ ఆలయం వద్ద కొలువుంచి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులు తమ మొక్కుబడిగా అమ్మవారికి బోనాలు సమర్పించారు.చౌడమ్మా తల్లి జ్యోతులను ఊరిగించారు.గ్రామ ఉత్సవాల సందర్భంగా గ్రామ వైసీపీ నాయకుల ఆహ్వానం మేరకు మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి, వైసీపీ కర్నూల్ నియెజకవర్గ పరిశీలకులు చల్లా విగ్నేశ్ రెడ్డి, అవుకు మండలం వైసీపీ కన్వినర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గ్రామానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గ్రామానికి చేరుకొన్న నాయకులకు స్థానిక వైసీపీ నాయకులు గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, గౌరుగారి నాగేశ్వర్ రెడ్డి, పోచా వెంకటరామిరెడ్డి,దారెడ్డి సుధాకర్ రెడ్డి,చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి,ఖాసీం,వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.



# శిరిడి సాయి నగర్ లోని పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి,,,సిపిఐ



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు నగరంలో వామపక్షా పార్టీల ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి లు చంద్రశేఖర్ శ్రీనివాసరావు ఓర్వకల్ మండల కార్యదర్శి రమేష్ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు భద్ర కుమార్ పూల సుబ్బయ్య నగర్ కుమార్ పలుచోట్ల జరిగిన ప్రచార ఆందోళన కార్యక్రమాలకి నాయకత్వం వహించారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులకు దృష్టికి అనేక సమస్యలు రావడం జరిగింది పాత 19వ వార్డులో గత 15 సంవత్సరాలుగా శిరిడి సాయి నగర్ లో కొంతమంది పేదలు గుడిసెలు వేసుకొని 15 సంవత్సరాలుగా కాపురం ఉంటున్నారు వారికి పట్టాలు ఇవ్వాలని ఆ కాలనీలో పర్యటించిన సందర్భంగా పలు సమస్యలు సిపిఐ నాయకుల దృష్టికి రావడం జరిగింది ఇప్పటిదాకా వారికి రేషన్ కార్డులు ఆధార్ కార్డు ఓటర్ కార్డులు అన్నీ ఉన్న స్థలం పైన హక్కు రాలేదు కావున రాష్ట్ర ప్రభుత్వం ఎలాగో ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని ఇండ్లు నిర్మించుకొని ఉన్న వారందరికీ రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి ఈమధ్య జరిగిన కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం జరిగినది అందులో భాగంగా ఇక్కడున్న 50 కుటుంబాలు కూడా నిరుపేదలే కనుక వారికి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తామని సోమవారం నాడు కాలనీ వాసులందరూ కూడా కలెక్టర్ ఆఫీస్ కు రావాలని కలెక్టర్ ను కలిసి మీ సమస్యను తెలియజేద్దామని వారికి హామీ ఇవ్వడం జరిగింది ఆ కాలనీలో రోడ్లు లేవు కాలవలు లేవు మంచినీటి సౌకర్యం అసలే లేదు కావున కనీసం మౌలిక సదుపాయాలు కల్పనలో భాగంగా రోడ్లు కాలంలో మంచి నీళ్ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇంజనీరింగ్ కాలనీలో మరియు సరస్వతి నగర్ లో రోడ్లు లేక డ్రైనేజీ మురికి కాలువలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గత 15 సంవత్సరాలుగా మున్సిపాలిటీకి పన్నులు కడుతున్నప్పటికీ మా ప్రాంతంలో ఇప్పటిదాకా కాలవలు రాలేదని రోడ్లు వేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు కావున కమిషనర్ నగరంలోని వివిధ వార్డులలో పర్యటించి ఎక్కడైతే మేజర్ సమస్య ఉన్నదో అక్కడ సమస్యను పరిష్కరించడానికి కోసం కృషి చేయాలని కమిషనర్ ని ప్రజాప్రతిని కోరుతామని వారికి హామి ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర నాయకులు నాగరాజు మల్లేష్ రాజశేఖర్ ప్రసాదు అశోక్ మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదోని పట్టణ కురువ సంఘం అధ్యక్షుడిగా రాఘవేంద్ర, మండల అధ్యక్షుడిగా చాగి మల్లికార్జున రెడ్డి





**కురుబ కురుమల ఆత్మీయ సమ్మేళనం.**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కురువ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** కర్నూలు జిల్లా కురుబ సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీలు వేయడం జరిగింది.

జన సాగరంతో కురుబల ఐక్యతను చాటిన కురుబ సోదరులు–రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప కర్నూలు జిల్లా కురువ సంఘ అధ్యక్షులు కురువ మల్లికార్జున ఆధ్వర్యంలో ఆదోని బీరప్ప దేవస్థానం నందు నూతనంగా మండల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కమిటీకి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురువ కురుమ సంఘ అధ్యక్షులు మల్లికార్జున పాల్గొన్నారు, ఆదోని నియోజకవర్గం లో ఆదోని మండలం, పెద్ద కడుబూరు మండలం, ఆస్పరి, మండల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది, అధ్యక్షులను మరియు ప్రధాన కార్యదర్శులను కురుబ కులం అభివృద్ధి కోసం మరియు కురుబ ఉన్నతి కోసం యువకులను ఎన్నుకోవడం జరిగింది, ఇందులో ఆదోని నియోజకవర్గం అధ్యక్షులుగా కురువ రాఘవేంద్ర ఆదోని మండల అధ్యక్షులుగా చాగీ మల్లికార్జున రెడ్డి పెద్దకడబూరు మండల అధ్యక్షులుగా యు రామలింగ మరియు ఆస్పరి మండల అధ్యక్షులుగా బత్తిని జీవన్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది, వీళ్ళకి కురుబ సంఘ గ్రామ కమిటీల బాధ్యత అప్పగించినారు, దీనికి నలుగురు అధ్యక్షులు సానుకూలంగా స్పందించారు, తర్వాత కుల పెద్దలు మాట్లాడుతూ కుల అభివృద్ధి కోసం సలహా సూచనలు ఇచ్చినారు, చివరిగా రాష్ట్ర చైర్మన్ దేవేంద్రప్ప మాట్లాడుతూ కురుబల అభివృద్ధి కోసం కురుబల ఉన్నతి కోసం కురుబల హక్కుల కోసం దాదాపు 30 సంవత్సరం నుంచి పోరాడుతూనే ఉన్నాము, ఇప్పుడిప్పుడే మన కురుబలను ప్రతి ఒక్క రాజకీయ పార్టీలు గుర్తిస్తున్నాయి, కురుబలు ఏకతాటిగా ఒక్కటిగా కలిసికట్టుగా నడుచుకుందామని కురుబ సోదరులకు తెలియజేశారు, పోయిన ఐదు సంవత్సరం నుంచి కర్నూలు జిల్లాలో కురుబలు ఉన్నాము మాకు రాజకీయంగా ఎదగడానికి ఎమ్మెల్యే గాని ఎంపీ గాని టికెట్ ఇస్తే గెలిచి ఆ పార్టీకి బహుమతిగా ఇస్తామని ఎన్నోసార్లు కార్యక్రమాలు జరుపుకున్నాం, మా అదృష్టం కర్నూలు జిల్లా ఎంపీగా కురుబ సోదరుడు బస్తిపార్టీ నాగరాజు ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించి మన సత్తా ఏంటో చూపించాము, రాబోయే రోజుల్లో ఇలాగే మనం కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని సభాముఖంగా తెలిపినారు, రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే టికెట్లు కూడా సాధించుకొని రాజకీయపరంగా ఎదగాలని కురుబ సోదరులను కోరినారు, కురుబల అంటే ప్రతి ఒక్క కులం మాకు సపోర్టుగా నిలుస్తున్నాయి అని పేర్కొన్నారు, ఈ కమిటీ కార్యక్రమానికి ఆదోని డివిజన్ కురుబ కులస్తులు బత్తిని వెంకటరాముడు, జిల్లా ఉపాధ్యక్షుడు బి పి నాగరాజు, నాగరాజుగౌడ్, బత్తిని కుబేర్నాథ్, కోటిగి సంతోష్, కౌతాళం వీరేష్ ఎక్స్ ఎంపీపీ రఘురాం, ఎల్లార్తి దర్గన్న, కర్నూల్ మహేంద్ర, తిరుపతి శ్రీనివాసులు, అనంతపురం రాజగోపాల్, మరియు గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు వచ్చిన కురుబ పెద్దలు సోదరులు యువకులు పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**జూన్ 08 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**డిఆర్ఓమల్లికార్జునుడు**

**వై ఎస్ ఆర్ కడప,బ్యూరో చీఫ్ జూన్7:నంది పత్రిక**

జూన్ 08 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని డి ఆర్ ఓ మల్లికార్జునుడు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.లి

అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవసిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు.లి జూన్ 08 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు.

నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.లిప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్ )" అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు.

అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారుప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## రెండవసారి ఆదోని కురువ సంఘం మండల అధ్యక్షులుగా చాగి మల్లికార్జున రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి:**ఈరోజు ఆదోని పట్టణం నందు కురువ కులస్తుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ భీరలింగేశ్వర దేవస్థాన కళ్యాణమండపం నందు ఆదోని మండలం ఆయా గ్రామాల నుంచి, మరియు పట్టణం నలుమూలల నుంచి వచ్చినటువంటి కురువ కులస్తుల, సమక్షంలో, రాష్ట్ర కురవ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎస్ కే.మల్లికార్జున రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యుల సమక్షంలో రెండోసారి ఆదోని కురువ సంఘం మండల అధ్యక్షులుగా చాగి.కురవ మల్లికార్జున రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తదానంతరం రాష్ట్ర అధ్యక్షులు, పూర్వ కార్పొరేషన్ చైర్ పర్సన్, నియామక పత్రాన్ని అందజేస్తూ రెండోసారి మండల అధ్యక్షులుగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. నన్ను రెండోసారి మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కార్యవర్గానికి అలానే జిల్లా కార్యవర్గానికి ముఖ్యంగా కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప కృతజ్ఞతలు తెలుపుడం జరిగింది. ఈ కుల సంఘాల్లో పదవులు అలంకారం కాదని సమాజానికి తన వంతు సేవ చేసే భాగ్యమని చాగి మలికార్జునరెడ్డి అన్నారు. నాపై నమ్మకం ఉంచి రెండోసారి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.



## బేతంచెర్ల పిఎస్ లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్.



**బేతంచెర్ల జూన్ 7 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా ఎస్పి సునీల్ ఆదేశాలతో, బేతంచెర్ల సిఐ.వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఆదివారం నాడు,బేతంచెర్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో, మండలంలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేరాలకు,అసాంఘిక కార్య క్రమాలకు దూరంగా ఉండాలని, మారుతున్న సమాజానికి అనుగుణంగా రౌడీ షీటర్ అను ముద్ర నుండి మార్పు తెచ్చుకొని, జన జీవన స్రవంతిలో కలిసి, మంచి పేరు తెచ్చుకొని, భార్యా పిల్లలతో, బంధు మిత్రులతో సుఖ జీవితానికి బాటలు వేసుకోవాలని సూచించారు. మన అలవాట్లను మార్పు చేసుకొని,మంచి బ్రతుకు తెరువు కొరకు మనలో మనమే, మార్పు తెచ్చుకొని మన కుటుంబమూ మంచి భవిష్యత్ వైపు పయనించాలని తెలిపారు. లేని యెడల చట్ట పరంగా కేసులను ఉధృతం చేయడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ఎస్ఐ.రమేష్ బాబు మరియు పోలీసులు పాల్గొన్నారు.



## శ్రీ మద్దులేటి స్వామి దేవస్థాన అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం.



**బేతంచెర్ల జూన్ 7 ( నంది పత్రిక )..** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రం లక్షలాది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి కర్నూలు నగరం నకు చెందిన విశ్రాంత పంచాయితీ రాజ్ డిఈఈ విష్ణు వర్ధన్ రెడ్డి ఆదివారం నాడు ఉప కమీషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు మరియు ఆలయ సిబ్బంది సమక్షంలో ఒక లక్ష రూపాయలును విరాళాంగా అందజేశారు.

## శ్రీ మద్దులేటి స్వామి దేవ స్థానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**బేతంచెర్ల జూన్ 7 ( నంది పత్రిక ).** దేవాదాయ శాఖ కమీషనర్ వారి ఆదేశాల మేరకు,అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని ఈ ఆదివారం నుండి 21-06-2026 వరకు నిర్వహించ బడు యోగా ఉత్సవాలు 2026లో భాగంగా, ఉపకమీషనర్ & దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం దేవస్థాన సిబ్బంది యోగా కార్యక్రమం నిర్వహించడమైనది.



## కాటమరాజు సంస్కృతి, చరిత్ర పరిరక్షణకు కృషి చేస్తాం

**కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి కార్యదర్శి బి. నాగన్న యాదవ్**



**వెలుగోడు, జూన్ 7 (నంది పత్రిక):**యాదవుల ఆరాధ్య దైవమైన కాటమరాజు సంస్కృతి, చారిత్రక ఆనవాళ్లను భావితరాలకు అందించిన కృషి కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి కార్యదర్శి బి. నాగన్న యాదవ్ అన్నారు.వెలుగోడు మండలం గుంతకందాల గ్రామంలోని కాటమయ్య వనంలో ఉన్న కాటమరాజు విగ్రహాన్ని, అలాగే వెలుగోడు రిజర్వాయర్ మద్రాస్ కాలువ ఒడ్డున ఉన్న కాటమరాజు విగ్రహాలను ఆదివారం కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి సభ్యులు, యాదవ సంఘం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా మద్రాస్ కాలువ ఒడ్డున ఉన్న కాటమరాజు విగ్రహానికి యాదవ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయ కొట్టారు.ఈ సందర్భంగా నాగన్న యాదవ్ మాట్లాడుతూ... వెలుగోడు రిజర్వాయర్ నిర్మాణ సమయంలో మునక ప్రాంతంలో ఉన్న కాటమరాజు విగ్రహాన్ని తెలుగు గంగ అధికారులు తరలించి మద్రాస్ కాలువ ఒడ్డున ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అప్పటినుంచి వెలుగోడుకు చెందిన తలారి రాజలింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో అక్కడ అరుగు నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నారని చెప్పారు. కాటమరాజు విగ్రహానికి దేవాలయం తరహాలో నిర్మాణం చేపట్టేందుకు యాదవ సంఘాలు, గ్రామస్తుల సహకారంతో చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కాటమరాజు ఈ ప్రాంతాన్ని పాలించిన కాలంలో పశువుల సంరక్షణ, మేపు కోసం ఈ ప్రాంతమంతా సంచరించారని, అందుకే ఈ ప్రాంతంలో ఆయనకు సంబంధించిన విగ్రహాలు, జ్ఞాపక చిహ్నాలు ఉన్నాయని వివరించారు.అలాగే గుంతకందాల గ్రామంలోని కాటమయ్య వనంలో ఏకశిల రాతిపై చెక్కిన కాటమయ్య విగ్రహం ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగి ఉంది. గతంలో భక్తుల పూజలు అందుకున్న ఈ విగ్రహం కాలక్రమేణా శిథిలావస్థకు చేరి పడిపోవడంతో తిరిగి నిలబెట్టి పూజలు జరిగాయి.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాటమరాజు విగ్రహాలు, దేవాలయాలను సందర్శించి వాటి చరిత్రను సేకరించి, సంస్కృతిని పరిరక్షించేందుకు కాటమరాజు సంస్కృతి పరిరక్షణ సమితి నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకుడు రఘురాముడు యాదవ్, గోపాల్ యాదవ్, ఆదినారాయణ యాదవ్, రమేష్ యాదవ్, నాగేశ్వరరావు, చెన్నరాయుడు, ఎల్లయ్య, గుంతకందాలకు చెందిన పెద్ద యాదవ సంఘం నాయకులు సుబ్బరాయుడు, మాధవ స్వామి, నడిపి స్వామన్న, స్వామన్న, గురుస్వామి, రాజేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం.

## ఎంపీడీవో నూర్జహాన్ బేగం



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 7 నంది పత్రిక** యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఎంపీడీవో నూర్జహాన్ బేగం తెలిపారు. ఆదివారం మండల పరిషత్ ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో2026 యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం యోగా గురువు ఉపాధ్యాయులు వెంకటాద్రి యోగ యొక్క ప్రాముఖ్యతలు మరియు ఆసనములు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభా వివేకవతి మండల స్థాయి అధికారులు , పంచాయతీ అభివృద్ధి అధికారులు స్వర్ణ గ్రామ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.



## లైవ్ ఇంటర్వ్యూలో రచ్చ.. యాంకర్‌ను అవమానించి.. మైక్ విసిరి వెళ్లిపోయిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తనదైన శైలిలో వార్తల్లో నిలిచారు. ప్రముఖ వార్తా సంస్థ ఎన్బీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో యాంకర్ అడిగిన ప్రశ్నలకు తీవ్ర ఆగ్రహానికి గురై, ఆమెను దారుణంగా అవమానించి, మధ్యలోనే కార్యక్రమం నుంచి నిష్క్రమించారు. తనపై ప్రశ్నల వర్షం కురిపించిన యాంకర్‌ను 'వంకర బుద్ధి కలదానివి', 'మూర్ఖురాలివి' అంటూ సంభోదిస్తూ, చేతిలోని మైక్రోఫోన్‌ను నేలపై విసిరి కొట్టి వెళ్లిపోయారు. ఈ ఘటన ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 7నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూన్ 8వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు.

## రేపు జూలై 8 సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమం రద్దు

### అర్జీదారులు గమనించగలరు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 7నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రేపు జూలై 8వ తేదీ సోమవారం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో రేపు పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం మొత్తం పర్యటన ఏర్పాట్లలో నిమగ్నమై ఉండటంతో, జిల్లా, డివిజన్ మరియు మండల స్థాయిలలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సంబంధిత కార్యాలయాలకు అర్జీల సమర్పణ కోసం రేపు రావద్దని, తదుపరి సోమవారం సాధారణంగా పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కల నెరవేరింది.. ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా అలెగ్జాండర్ జ్వెరెవ్

జర్మనీ టెన్నిస్ స్టార్ అలెగ్జాండర్ జ్వెరెవ్ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ తన కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను ముద్దాడాడు. ఆదివారం జరిగిన ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో ఇటలీ ఆటగాడు ఫ్లావియో కొబోలిపై ఐదు సెట్ల హోరాహోరీ పోరులో అద్భుత విజయం సాధించాడు. పారిస్‌లోని ఫిలిప్ చాట్రియర్ కోర్టులో నాలుగు గంటల 16 నిమిషాల పాటు సాగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో జ్వెరెవ్ 6-1, 4-6, 6-4, 6-7 (5/7), 6-1 తేడాతో గెలుపొందాడు. ఈ విజయంతో, 1996లో బోరిస్ బెకర్ తర్వాత మేజర్ టోర్నమెంట్ గెలిచిన తొలి జర్మన్ పురుష ఆటగాడిగా జ్వెరెవ్ చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే మూడు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో ఓటమి చవిచూసిన జ్వెరెవ్‌కు ఇది నాలుగో ఫైనల్. ముఖ్యంగా 2020 యూఎస్ ఓపెన్ ఫైనల్‌లో రెండు సెట్ల ఆధిక్యంలో ఉండి కూడా ఓడిపోవడం అతడి కెరీర్‌లో తీవ్ర నిరాశను మిగిల్చింది. అయితే, ఈసారి ఒత్తిడిని అధిగమించి తన అనుభవాన్ని చాటుకున్నాడు. మరోవైపు, 50 ఏళ్ల తర్వాత ఫ్రెంచ్ ఓపెన్ గెలవాలన్న ఇటలీ కలను నిజం చేయాలని భావించిన పదో సీడ్ కొబోలికి నిరాశే ఎదురైంది. మ్యాచ్ ఆరంభంలో కొబోలి ఒత్తిడికి గురవడంతో జ్వెరెవ్ సులభంగా తొలి సెట్‌ను 39 నిమిషాల్లోనే కైవసం చేసుకున్నాడు. అయితే, రెండో సెట్‌లో కొబోలి అనూహ్యంగా పుంజుకుని మ్యాచ్‌ను సమం చేశాడు. మూడో సెట్‌ను జ్వెరెవ్ గెలవగా, నాలుగో సెట్ టై బ్రేకర్‌కు దారితీసింది. ఇందులో కొబోలి అద్భుతమైన ఆటతీరుతో గెలిచి మ్యాచ్‌ను నిర్ణయాత్మక ఐదో సెట్‌కు తీసుకెళ్లాడు.

## కేసముద్రం పోలీసుల బైక్ పెట్రోలింగ్.

### రాత్రివేళ అనవసర తిరుగుళ్లు మానుకోవాలి: సిఐ సత్యనారాయణ.



**కేసముద్రం, జూన్ 07(నంది పత్రిక):**రాత్రి 10 తర్వాత యువత ఎవరూ రోడ్లపై అనవసరంగా తిరుగరాదని కేసముద్రం సిఐ సత్యనారాయణ యువతకు సూచించారు. శనివారం రాత్రి కేసముద్రం మండలంలో గంజాయి నిర్మూలన కొరకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు కేసముద్రం మున్సిపల్ పరిధిలో కేసముద్రం సర్కిల్ ఫోర్స్ తో సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో నైట్ బైక్ పెట్రోలింగ్ నిర్వహించారు. గంజాయి సేవించే ప్రదేశాలను ప్రత్యేకంగా గుర్తించిన ఏరియాలో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించారు. 5 గురు అనుమానితులను గుర్తించి గంజాయి టెస్ట్ కిట్ తో పరీక్షలు నిర్వహించగ నెగటివ్ వచ్చినట్లు సిఐ తెలిపారు. రాత్రి 10 గంటల తరువాత ఎవరు అనవసరంగా రోడ్ల పైన తీరుగరాదనీ, తల్లితండ్రులు పిల్లల విషయం లో ప్రత్యేక శ్రద్ధ చూపించి పిల్లలు రాత్రి పూట బయట అనవసరంగా తిరగడం నియంత్రించాలన్నారు.



# జిల్లాలో ఘనంగా ప్రారంభమైన "యోగాంధ్ర" కార్యక్రమం

**ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలి**

**జూన్ 21 వరకు జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహణ**

**జూన్ 13న నరసాపురం, జూన్ 14న పెనుగొండలో ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహణ.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 7నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "యోగాంధ్ర" కార్యక్రమం జిల్లాలో నేడు ఘనంగా ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటే అంతకు మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. శనివారం భీమవరం పట్టణంలోని ఏఎస్ఆర్ సాంస్కృతిక కేంద్రంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 7వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లాలో కూడా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో ఈసారి కూడా అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. యోగాభ్యాసం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, సమాజం ఆరోగ్యవంతంగా ఉండేందుకు యోగా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ నెల 13వ తేదీ రెండో శనివారం నరసాపురం వలందర్ రేవులో ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జూన్ 14వ తేదీ ఆదివారం పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో మరో ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా జూన్ 21 వరకు వివిధ మండలాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21వ తేదీ ఉదయం 7.00 గంటలకు భీమవరంలో జిల్లా స్థాయి యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యోగాపై ఆసక్తి కలిగిన వారికి శిక్షణ అందించేందుకు జిల్లాలో ప్రతి మండలంలో ఒక్కో మాస్టర్ ట్రైనర్ ఆధ్వర్యంలో 50 మందికి యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు,

## సరిహద్దు భద్రతా దళ జవాన్‌గా ఆశా వర్కర్ కుమారుడు చరణ్ కుమార్.

### అండగా ఉంటాను ఐపిఎస్ గా ఎదగాలి: గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్



**కేసముద్రం, జూన్ 07(నంది పత్రిక):** పేదరికం చదువుకు అడ్డంకి కాదని, పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాన్నైనా అధిరోహించవచ్చని కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన చింతకుంట్ల చరణ్ కుమార్ నిరూపించాడు. 19సం"ల అతి చిన్న వయసులోనే బిఎస్ఎఫ్ ఉద్యోగం సాధించి, తన కుటుంబానికి, గ్రామానికి తీరని కీర్తిని తీసుకువచ్చాడు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన చరణ్ కుమార్ ఉద్యోగం సాధించిన అనంతరం, ప్రముఖ సామాజిక నాయకులు సమ్మిగౌడ్ చిలువేరును ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. స్వయంకృషితో విజయం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచిన చరణ్ కుమార్ తండ్రి చింతకుంట్ల ముత్తయ్య తాపీ మేస్త్రిగా, తల్లి పుష్పలత ఆశా వర్కర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఎంతో సాధారణ కుటుంబం నుంచి వచ్చిన చరణ్ కుమార్, నిత్య జీవితంలో ఎన్నో సవాళ్లను అధిగమించి స్వయంకృషితో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం విశేషం. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టాలను ఓర్చి దేశ సేవ చేసే స్థాయికి చేరుకోవడం చాలా గొప్ప విషయం. చరణ్ కుమార్ సాధించిన విజయం గ్రామంలోని ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తుందని కొనియాడారు. చరణ్ కుమార్ ఇక్కడితోనే ఆగిపోకుండా, భవిష్యత్తులో ఉన్నతమైన భారతీయ పోలీస్ సర్వీస్ అధికారిగా ఎదగాలనే లక్ష్యంతో మరింత కష్టపడాలని సమ్మిగౌడ్ ఆకాంక్షించారు. ఆ లక్ష్య సాధనలో విద్యాపరంగా, మార్గదర్శకత్వం పరంగా ఎలాంటి సహాయం అవసరమైనా తానే పెద్దన్నగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గత ఎన్నో సంవత్సరాలుగా ఆశా వర్కర్ల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వారికి అండగా నిలుస్తున్న సమ్మిగౌడ్ పట్ల చరణ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉంటూ, అనేక సందర్భాల్లో చరణ్ విద్యాభ్యాసంపై, భవిష్యత్తుపై ఎప్పటికప్పుడు ప్రోత్సాహం అందించారని భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు.

# యోగ సాధన చేద్దాం - రుగ్మతల బారి నుండి బయటపడదాం.



## జిల్లాలో ఘనంగా ప్రారంభమైన "యోగాంధ్ర 2026" పక్షోత్సవాలు.

### మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి.

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 7 నంది పత్రిక** ఆరోగ్యవంతమైన, ఆహ్లాదకరమైన సమాజ స్థాపన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా యోగాంధ్ర సామూహిక కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఆదివారం ఏఎస్ఆర్ నగర్ అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం నందు యోగాంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి యోగాభ్యసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జూన్ 7 నుండి జూన్ 20 వరకు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో విస్తృతంగా యోగా సాధన, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది యోగ సాధకులను భాగస్వాములను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించింది అని అన్నారు. ప్రతినిత్యం యోగ సాధన వలన శారీరక దారుఢ్యం పాటు ఎన్నో రుగ్మతలను బాగు చేసుకోవచ్చని అన్నారు. యోగా సాధన అనేది కేవలం ఒక రోజు లో చేసే ప్రక్రియ కాదని అనునిత్యం చేస్తూ ఉంటేనే శరీరం, మనసు ఆధీనంలో ఉంటాయని అన్నారు. యోగ సాధనను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని అన్నారు. యోగ సాధనలో విద్యార్థులు, యువత, మహిళలు, మధ్య వయస్కులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతానికి బాధపడాలని అన్నారు. జూన్ 21న జరగబోయే ముగింపు వేడుకల్లో జిల్లా కేంద్రంలో 3వేల మంది యోగ సాధకులతో భారీ యోగా ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు, జిల్లా కోపరేటివ్ అధికారి మురళీకృష్ణ, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఏవి సూరిబాబు, చేనేత జౌళి శాఖ అధికారి ఏ.అప్పారావు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, మెప్మా అధికారి నాని బాబు, ఇతర శాఖ అధికారులు, యోగ సాధకులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అవగాహన, అప్రమత్తత తప్పనిసరి...

### బీఎల్ఏలు బాధ్యతగా వ్యవహరించాలి...

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...



**రావులపాలెం బ్యూరో చీఫ్ జూన్ 7నంది పత్రిక** ఎన్నికల కమిషన్ చేపట్టిన సర్ ( ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమంపై ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రధానంగా బూత్ లెవెల్ ఏజెంట్లు అవగాహన పెంచుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆదివారం రావులపాలెం కాపు కళ్యాణ మండపం వద్ద ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు, ప్రధాన కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీల సభ్యులకు సర్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూన్ 15 నుంచి జూలై 15 వరకు క్షేత్రస్థాయిలో సర్ సర్వే జరుగుతుందని.. ఈ సమయంలో నియోజకవర్గ పరిధిలోని 262 బూత్ లకు సంబంధించిన బూత్ స్థాయి ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్ లిస్టులను పరిశీలించి అర్హులైన వాటర్ల నమోదుపై దృష్టి సారించాలని కోరారు. ప్రతిఒక్క ఓటరు చేత ఫారం-2 సక్రమంగా పూర్తి చేయించి సమర్పించాలన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు తొలగించకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జులు, కో ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, యూనిట్ కో ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# జూన్, 8వ తేదీ సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్ ల నిర్వహణ

## 1100 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు, స్థితి తెలుసుకోవచ్చు

ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా వయోవృద్ధులు, దివ్యాంగులు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పిజిఆర్ఎస్ కేంద్రాలకు తీసుకురావద్దు,అధికారిక వెబ్సైట్ ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేస్తుకోవచ్చు, అర్జీ స్థితి తెలుసుకోవచ్చు



**ఏలూరు,బ్యూరో చీఫ్ జూన్, 7: నంది పత్రిక** ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో జూన్, 8 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయిలో యధావిధిగా లిపిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు.

ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే 1100 టోల్ఫ్రీ నంబర్కు కాల్ చేసి తెలుసుకోవచ్చున్నారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పిజిఆర్ఎస్కు హాజరయ్యే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రజలకు సూచించారు. ముఖ్యంగా నడవలేని వారు, మంచానికే పరిమితమైన వారు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పిజిఆర్ఎస్ కేంద్రాలకు తీసుకురావద్దని తెలిపారు. అలాంటి వారి సమస్యలను కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధుల ద్వారా తెలియజేయవచ్చని పేర్కొన్నారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్సైట్ ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పిజిఆర్ఎస్కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి స్పష్టం చేశారు. (పీజీర్స్ ) సేవలను జూన్, 8వ తేదీ సోమవారం మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చున్నారు. అలాగే, ఇంటి నుంచే ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్సైట్: ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు

# జగద్గిరిగుట్ట రింగ్‌బస్తీలో అక్రమ నిర్మాణాల జోరు...

## అధికారులు ఎందుకు మౌనం?





జగద్గిరిగుట్ట రింగ్‌బస్తి ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు కొనసాగు తున్నాయని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, అలాగే పత్రికల్లో వార్తలు ప్రచురితమైనప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందిన తర్వాత కొందరు అధికారులు కేవలం పరిశీలన పేరుతో వచ్చి వెళ్లిపోతున్నారే తప్ప, నిర్మాణాలను నిలిపివేయడం లేదా చట్టపరమైన చర్యలు చేపట్టడం లేదని విమర్శిస్తున్నారు. దీంతో ప్రజల్లో అధికార యంత్రాంగం పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై చింతల్ టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నించగా, "పేపర్‌లో వార్త వచ్చింది కదా, అయిపోయింది" అనే విధంగా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే అక్రమ నిర్మాణాల విషయంలో ఇలాంటి వైఖరి ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగితే భవిష్యత్తులో భవనాల కూలిపోవడం, అగ్నిప్రమాదాలు లేదా ఇతర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే అక్రమ నిర్మాణాలను అరికట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ప్రజలు వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల భద్రత కంటే మరేదీ ముఖ్యముకాదని, చట్టం అందరికీ సమానంగా అమలు కావాలని వారు స్పష్టం చేస్తున్నారు.

# ఎరువుల పంపిణీలో పారదర్శకతకు ఏపీఎఐఎంఎస్ 2.0 దోహదం

- రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువుల పంపిణీ జరగాలి
- కౌలు రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి
- కృత్రిమ కొరత, మళ్లింపులను అరికట్టేందుకు విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్

**అమరావతి,బ్యూరో చీఫ్ జూన్ 7:నంది పత్రిక** రాష్ట్రంలో ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రూపొందించిన ఏపీఎఐఎంఎస్ 2.0 వ్యవస్థను విజయవంతంగా అమలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఎరువుల పంపిణీని ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా అమలు చేసే అంశంపై ఆదివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. కొత్త విధానం అమలుతో కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఎరువుల పంపిణీపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి జిల్లా, క్షేత్రస్థాయిలో విజిలెన్స్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కృత్రిమ డిమాండ్, ఎరువుల మళ్లింపు, రైతుల్లో అనవసర ఆందోళనలను అరికట్టాలని ఆదేశించారు. వివిధ పంటలకు అవసరమైన ఎరువుల వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. పంటల సరళి, అంచనా డిమాండ్ ఆధారంగా మండల స్థాయిలో ముందస్తుగా ఎరువుల నిల్వలు ఉంచాలని సూచించారు. గత ఏడాది ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కృష్ణ, కాకినాడ జిల్లాల్లో పైలేట్ ప్రాజెక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం తయారు చేసినటువంటి ఎఫ్ ఎఫ్ ఎస్ ద్వారా ఎరువులు బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని, మిగతా 26 జిల్లాల్లో ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు జరుగుతుందని వెల్లడించారు. ఎరువుల పంపిణీ ప్రక్రియకు ఆటంకం కలిగించేలా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.సీఎం కార్యదర్శి రాజమౌళి మాట్లాడుతూ ఎరువుల మళ్లింపును అరికట్టేందుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారులు ప్రతిరోజూ విశ్లేషణాత్మక నివేదికలు సమర్పించాలని, రైతుల సమస్యల పరిష్కారానికి రియల్‌టైమ్ గ్రీవెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాల మధ్య ఉత్తమ విధానాలను పంచుకుంటూ సమస్యల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీఎఐఎంఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి రైతులకు పారదర్శక, వేగవంతమైన ఎరువుల పంపిణీని నిర్ధారించాలని అన్ని జిల్లాల అధికారులకు సమావేశం ముగింపులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ జిలానీ ఏపీఎఐఎంఎస్ 2.0 అభివృద్ధి పురోగతి, జిల్లాల సన్నద్ధతపై వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు (ఆర్ఎస్‌కేలు) లాగిన్ వివరాలు అందజేసినట్లు తెలిపారు. ఖరీఫ్-2025 ఈ-క్రాప్ బుకింగ్ పరిధిలో ఉన్న రైతుల జాబితాను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ఎరువుల రిటైలర్లు, పీఏసీఎస్‌లను ఏపీఎఐఎంఎస్ 2.0లో నమోదు చేసి సంబంధిత రైతు సేవా కేంద్రాలకు అనుసంధానం చేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల రైతులు తమకు సమీపంలోని గుర్తింపు పొందిన రిటైలర్ల ద్వారా ఎరువులను కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన సాధారణ ఎరువుల సిఫార్సుల ఆధారంగానే ఎరువుల కేటాయింపు జరుగుతుందని చెప్పారు.



# డా. ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా మెగా ఉచిత ఆరోగ్య శిబిరం



- ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో గాంధీనగర్ లోని టాగోర్ హై స్కూల్ లో డా. ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత ఆరోగ్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆల్లవి హాస్పిటల్, పి ఆర్ ఓ డెంటల్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొలను హనుమంత్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమైన విషయమని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఆరోగ్య శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు దంత పరీక్షలు, మహిళల ఆరోగ్య పరీక్షలు, చిన్నారుల వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్య నిపుణులు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా. ఎం.చంద్రశేఖర్, డా. ఎం.ప్రదీప్ రెడ్డి, డా. బి.కళ్యాణి తమ సేవలను అందించి శిబిరం విజయవంతానికి సహకరించారు. మేకల ఎల్లయ్య, ఎం.డి ఖాజా, ఎం.ప్రదీప్ కుమార్, మొయిన్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు స్వచ్ఛంద సేవకులుగా పనిచేసి కార్యక్రమం నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. శిబిరానికి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను చేరవేయడమే తమ ప్రధాన లక్ష్యమని డా. ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరం స్థానికంగా విశేష స్పందనను పొందింది.

# తెలుగిళ్ళ శ్రీనాథము

తెలుగువారి అహారపు అలవాట్లలో ఆవకాయ పచ్చడికీ, పెరుగన్నానికీ, మిగతా అన్ని ఆహార పదార్థాలతో పోలిస్తే, ఒక ప్రత్యేక స్థానం ఉంది. అన్నంలోకి కూరలు ఏమీ లేకపోయినా, మొదట్లో రెండు ముద్దలు కలుపుకుని తినడానికి ఒక బద్ద ఆవకాయ కారము, ఆ తరువాత కాస్త పెరుగు కలిపిన అన్నము, పక్కన నంజుకోవడానికి కారం తుడిచేసిన అదే ఆవకాయ బద్ద ఉంటే చాలు ఆ పూట గడిచి పోతుంది అనుకుంటాం. ఇది అతిశయోక్తి కాదు. బాగా ముసురు పట్టి, కూరలు కొనుక్కోవడానికి కాలు బయట పెట్టలేని వానాకాలం రోజులలో, ఒకటి రెండు పూటలు ఇలా గడవడం సాధారణంగా జరిగే విషయమే. ఈ అలవాటు ఎప్పటిది? అని ఎవరైనా సరదాకైనా ప్రశ్న వేసుకుని అవలోకిస్తే మహాకవి శ్రీనాథుడు నివసించిన (క్రీ.శ.1370 1450) 1415 శతాబ్దుల నాటి కంటే పూర్వపుదే అని సమాధానం దొరుకుతుంది.థేచా పులావ్.. తయారు చేసుకోండిలా..

థర్మల్ డ్రోన్‌కు చిక్కిన పెద్దపులి.. పోలవరంలో హై అలర్ట్‌టీ20 కెప్టెన్సీపై స్పందించిన శ్రేయస్ అయ్యర్

ట్రంప్-మొజ్తాబా మీటింగ్‌కు ఛాన్సే లేదు.. ఇరాన్ ప్రతినిధి స్పఇక.. సాకర్ కిక్

అరటి ఊచ... ఉక్కు ఊచ మీ బిడ్డల్ని అమెరికాకు పంపకండి.. అన్షుల్ కుంచ ఫ్యామిలీ విన్న మామిడి గింజతో సహజ సౌందర్యం.. ఇంట్లోనే బ్యూటీ కేర్‌భారత్‌లో పడిపోయిన జననాల రేటు.. ఎలాన్ మస్క్ ఆందోళనఅఫ్గాన్‌తో టెస్టు: రెండో రోజు లంచ్ బ్రేక్.. భారత్ స్కోర్ 475కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నం చేస్తున్నాం: హరీశటాస్మాక్‌లో భారీగా అవకతవకలు.. సీఎం విజయ్ కీలక ఆదేశాలు..చికెన్ కబాబ్.. ఇంట్లోనే రెస్టారెంట్ స్టైల్ రుచితో!థేచా పులావ్.. తయారు చేసుకోండిలా..థర్మల్ డ్రోన్‌కు చిక్కిన పెద్దపులి.. పోలవరంలో హై అలర్ట్‌టీ20 కెప్టెన్సీపై స్పందించిన శ్రేయస్ అయ్యర్పెరుగన్నంలో ఆవకాయ నంజుకుని భుజిస్తుంటే మంట నషాళానికి అంటినప్పుడు కలిగే అనుభవం శ్రీనాథుని 'శృంగార నైషధం' ఆరవ ఆశ్వాసంలోనిదైన ఈ పద్యంలో స్పష్టంగా కనిపిస్తుంది.

తే. మిసిమిగల పుల్ల పెరుగుతో మిళిత మైనఆవపచ్చళ్ళు
చవిచూచిరా దరమునజుఝుమని మూర్ధములుదాఁకి
యెఝుఁదనముబొగలు వెడలంగ నాసికాపుటములందు.

(శృం.నై. ఆరవ ఆశ్వాసం, 130 పద్యం) తొలినాళ్ళ నుంచీ తెలుగు సాహిత్యం నేల విడిచి సాము చెయ్యడంలో మునిగిపోయిందనే మాట సంగతి అలా ఉంచితే, తెలుగు సాహిత్యాన్ని నింగి నుంచి నేల మీద 'వీధి' లోకి లాక్కొచ్చి దాన్ని సామాన్య ప్రజానీకం మధ్య నిలబెట్టిన ఘనత పూర్వ కవులలో శ్రీనాథుడికి చెందినంతగా మరెవరికీ చెందదు. చాటు పద్యాల రూపంలోనే కాకుండా, అవకాశం చిక్కినప్పుడల్లా కావ్యాలలో సైతం తెలుగువారి జీవన విధానానికి సంబంధించిన అనేక విశేషాలనూ, ఆహారపుటలవాట్లనూ విస్తృత స్థాయిలో పొందుపరిచిన వ్యక్తి, మహాకవి శ్రీనాథుడు. శ్రీనాథుడి కంటే ముందు నన్నయ, తిక్కనలు ఈ పని ఎందుకు చేయలేకపోయారు? అనే ప్రశ్నకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తే, ముందుగా అర్థ చేసుకోవాల్సిన విషయాలు రెండు. ఒకటి అసలు తెలుగులో పద్యమైనా, గద్యమైనా శాసనాల్లో తప్ప వేరే ఎక్కడా లిఖితమై లేని ఆ రోజులలో, తనకు అప్పగించబడిన 'మహాభరత ఆంధ్రీకరణం' అనే అతి పెద్ద పనిని బాధ్యతాయుతంగా నిర్వర్తించడంలో మునిగిపోయిన నన్నయ దృష్టి ప్రధానంగా తెలుగులో పద్య నిర్మాణానికి, కావ్య నిర్మాణానికి సంబంధించిన వ్యవస్థను ఏర్పరచడం పైనే తప్ప వేరే విషయాలపై ఉండకపోవడం సహజం. రెండు తిక్కన విషయానికొస్తే, ఏ కారణం చేతనో అసంపూర్తిగా ఆగిపోయిన మహాభారత అంధ్రీకరణ యజ్ఞంలో తాను చేపట్టి పూర్తి చేయాల్సిన భాగం కొండంత. కనుక తిక్కన దృష్టంతా మహాభారత అంధ్రీకరణాన్ని నన్నయ చూపిన దారిలో ముందుకు తీసుకువెళ్ళి పూర్తి చేయడంపైనే తప్ప, వేరే విషయాలపై ఉండే అవకాశం లేదు.శ్రీనాథుని కాలానికి ఈ అవస్థ లేదు. వ్యక్తిత్వ పరంగా ఆలోచిస్తే, శ్రీనాథుడిది ఏ అవస్థనూ ఆట్టే పట్టించుకోని, మనసుకు అంటించుకుని అదే పనిగా మథనపడడానికి ఇచ్చగించని మనస్తత్వం. జీవితాన్ని ఒక ప్రయాణంగా తీసుకుని సంచరిస్తూ కొత్త కొత్త విషయాలను అన్వేషించడంపై శ్రద్ధ చూపిన శ్రీనాథుడు, తన సాహిత్యంలోనూ అదే ధోరణిని కొనసాగించాడు. ఈ ధోరణి ఫలితమే కావ్యాలలో కొద్దోగొప్పో పరిమాణంలో మనకిప్పుడు లభ్యమౌతున్న ఆనాటి ప్రజల జీవన చిత్రణ.

శ్రీనాథుడి 'శివరాత్రి మహత్యం' కావ్యంలోనివైన రెండు పద్యాల గురించి ఇక్కడ ముచ్చటించుకోవాలి.

చలి ప్రవేశించు నాగుల చవితినాడు
మెఱయు వేసవి రథసప్తమీ దినమున
అచ్చు సీతు ప్రవేశించు పెచ్చు పెరిగి
మార్గశిర పౌష్యమాసాల మధ్య వేళ.
(నాల్గవ ఆశ్వాసం, 25వ పద్యం)
ఇండ్ల మొదలను నీరెండ నీడికలను
అనుగుదమ్ముడు నన్నయు నాటలాడు
అత్తయును కోడలును కుమ్ములాడు కుమ్ము
గాచుచోటికి మకర సంక్రాంతి వేళ.(నాల్గవ ఆశ్వాసం, 27వ పద్యం)

దీపావళి తరువాత వచ్చే నాగులచవితి రోజున చలి వాతావరణంలో ప్రవేశిస్తుందని, రథసప్తమి (మాఘమాసంలో వచ్చే శుద్ధసప్తమి తిథిని రథసప్తమి అంటారు, ఫిబ్రవరి నెలలో వస్తుంది) రోజునుంచి వేసవి ఎండ మెరవడం మొదలెడుతుందని, మార్గశిర పుష్య మాసాలలో (అనగా డిసెంబరు, జనవరి నెలలు) అచ్చుమైన చలి పెచ్చుపెరిగి ప్రజలను వణికిస్తుందని మొదటి పద్యం చెప్తుంది. ఒక సంక్రాంతి వేళ, ఒక తెలుగింటి ముంగిలి నమూనా చిత్రం రెండవ పద్యం. ప్రభాత కాలపు నీరెండలో, అన్న తన తమ్ముడితో ఆటలాడుకోవడం, అదే సమయంలో ఇంటిలో అత్తా కోడళ్ళు చలికాచుకోవడానికి పొయ్యి ముందు స్థానం కోసం, నేను ముందంటే నేను ముందని, పరుగు తీసే దృశ్యం కళ్ళకు కట్టినట్లు చిత్రించబడి కనిపిస్తుంది ఈ పద్యంలో.



## గొంగళి పురుగు తింటుంటే.. కాపాడండి అంటూ కందిరీగలను పిలుస్తున్న మొక్కలు!

శత్రువుల నుంచి తమను తాము రక్షించుకోవడానికి మొక్కలు కూడా తెలివైన వ్యూహాలు పన్నుతాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. చిక్కుడు జాతి మొక్కలు (రాజ్మా, పింటో బీన్స్ వంటివి) తమ ఆకులపై గొంగళి పురుగులు దాడి చేసినప్పుడు, గాలిలోకి ప్రత్యేక రసాయనాలను విడుదల చేసి కందిరీగలను సాయానికి పిలుస్తాయని తాజా పరిశోధనలో వెల్లడైంది. ఈ కందిరీగలు ఆ గొంగళి పురుగులను వేటాడి మొక్కలను కాపాడతాయి.యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం ఈ ఆసక్తికరమైన విషయాన్ని కనుగొంది. గొంగళి పురుగు ఆకులను కొరికినప్పుడు, దాని లాలాజలంలోని 'ఇన్సెప్టిన్' అనే ఒక రసాయనాన్ని మొక్కలోని 'ఐఎన్ఆర్' అనే ప్రత్యేక రిసెప్టార్ గుర్తిస్తుంది. ఇది కేవలం గాయమైందా లేక కీటకం తింటుందా అనేది పసిగట్టడానికి మొక్కకు సహాయపడుతుంది.శత్రువు దాడి చేస్తోందని నిర్ధారించుకున్న వెంటనే, మొక్క గాలిలో కొన్ని రసాయన సంకేతాలను విడుదల చేస్తుంది. ఈ వాసన ఒక హెచ్చరికలా పనిచేసి, గొంగళి పురుగుల శత్రువులైన కందిరీగలను ఆకర్షిస్తుంది. ఆ తర్వాత కందిరీగలు అక్కడికి చేరుకుని గొంగళి పురుగులను తినడం లేదా వాటి శరీరంలో గుడ్లు పెట్టి నాశనం చేస్తాయి. మెక్సికోలోని ఒక్సాకాలో నిర్వహించిన క్షేత్రస్థాయి ప్రయోగాల్లో ఈ విషయం స్పష్టంగా రుజువైంది. ఐఎన్ఆర్ రిసెప్టార్ సరిగ్గా పనిచేయని మొక్కలు తక్కువ రసాయనాలను విడుదల చేశాయని, వాటి వద్దకు కందిరీగలు రావడం సుమారు 40 శాతం తగ్గిపోయిందని పరిశోధకులు గుర్తించారు. 2026 మే 27న 'సైన్స్ అడ్వాన్సెస్' జర్నల్‌లో ఈ అధ్యయన వివరాలను ప్రచురించారు.

# అడవులు ఆదివాసీ సమాజాల సంక్షేమమే యోగాంధ్ర లక్ష్యం-కలెక్టర్ కె దినేష్ కుమార్




యోగాంధ్ర 2026 కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్ తెలిపారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో యోగా గురువు కడల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. అందులో భాగంగా రెండో రోజు ఆదివారం నిర్వహించిన శిక్షణలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 180 మంది మాస్టర్ ట్రైనర్లు పాల్గొని యోగా ప్రోటోకాల్, శారీరక వ్యాయామాలు, యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన పద్ధతులపై అవగాహన పొందుతున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్ వివరాలు తెలియ చేస్తూ పోలవరం జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం "అడవులు, ఆదివాసీ సమాజాలు మరియు సంక్షేమం కోసం యోగా" అనే ప్రత్యేక థీమ్‌ను కేటాయించిన నేపథ్యంలో, గిరిజన ప్రాంతాల్లో యోగా సాధనపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు.ఈ నెల 9న మారేడుమిల్లిలో 17న మోతుగూడెంలో ఒక్కో కార్యక్రమంలో 500 మంది గిరిజనులతో యోగా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న పోలవరం జిల్లా హెడ్ క్వార్టర్స్ రంపచోడవరం కేంద్రంగా 1,000 మందికి పైగా పాల్గొనేలా ప్రధాన యోగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.యోగాంధ్ర కార్యక్రమాల విజయవంతమైన అమలుకు మాస్టర్ ట్రైనర్లకు యోగా గురువు కె వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసి యోగాంధ్ర కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ప్రభుత్వం విడుదల చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి స్వీయ నమోదు చేసుకోవాలని, అభ్యాసకులు లేదా మాస్టర్ ట్రైనర్లుగా నమోదు కావాలని కోరారు. అందులో భాగంగా జిల్లా, డివిజన్ స్థాయిల్లో నోడల్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ జిల్లా నోడల్ అధికారిగా, చింతూరు డివిజన్ నోడల్ అధికారి శుభం నొక్వాల్, ఆయుష్ వైద్యులు డా. మనోహర్ కుమార్ పోలవరం జిల్లా సమన్వయకర్తగా కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. యోగా సాధన ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.యోగాంధ్ర2026లో భాగంగా జూన్ 8 నుంచి 9వ తేదీ వరకు జిల్లాలోని 140 గ్రామ సచివాలయాల పరిధిలో గ్రామ స్థాయి యోగా పోటీలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పోటీలకు శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారని చెప్పారు. గ్రామ స్థాయిలో ఎంపికైన అభ్యర్థులకు జూన్ 10 నుంచి 12 వరకు మండల స్థాయి, జూన్ 14 నుంచి 16 వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలు జూన్ 18 నుంచి 20 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. యోగా పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడమే ఈ పోటీల లక్ష్యమని కలెక్టర్ వివరించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు డా. మనోహర్ కుమార్, యోగా గురువు కడల వెంకటేశ్వర రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఆయుష్ సిబ్బంది మాస్టర్ ట్రైనర్లు గా నమోదు చేసుకున్న వారు పాల్గొన్నారు.



# జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీలో కొండమల్లేపల్లి కి చోటు

## జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా ఎం శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవం



టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా కమిటీ అనుబంధమైన జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో నియమించుటలో భాగంగా జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీలో కొండమల్లేపల్లి మండలానికి చోటు కల్పించి ఉపాధ్యక్ష స్థానంలో సూర్య దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ ఎం. శ్రీనివాస్ రెడ్డి కొండమల్లేపల్లి ఏకగ్రీవంగా నియమించారు. తనను నియమించినందుకుగాను యూనియన్ కమిటీ పెద్దలు టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి తో పాటు కమిటీ పెద్దలందరికీ, దేవరకొండ డివిజన్ కమిటీ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు కి, డివిజన్ కమిటీ పెద్దలకు సభ్యులకు, జిల్లా మహాసభల్లో నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కలిమల నాగయ్య మిర్యాలగూడ కి, జిల్లా ప్రెస్ క్లబ్ పెద్దలకు, సభ్యులందరికీ, జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియమాకానికి సహకరించిన కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోనైనా, మండలంలోనైనా ప్రెస్ మిత్రులకు ఏ ఆపద వచ్చిన తన వంతు సహాయ సహకారం అందుతుందని, మిత్రులకు ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు.

# ప్రజలను అప్రమత్తం చేసేందుకే కార్డెన్ సెర్చ్

## -మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్



సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో భాగంగా ప్రజలు అప్రమత్తం చేసేందుకు గ్రామాలల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ పేర్కొన్నారు. రామగిరి మండలం పన్నూరులో ఆదివారం రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు గ్రామంలో తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలో 78 బైక్ లను తనిఖీ చేసి19 నంబర్ ప్లేట్లు లేని, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామస్తులకు సీసీ కెమెరాల ఆవశ్యకత, సైబర్ క్రైం, గ్రామాల్లోకి వచ్చే అనుమానిత వ్యక్తుల విషయంలో అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ బాధితులు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు ఐక్యమత్యంగా ఉంటూ శాంతియుతంగా మెలగాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. యువకులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి రవాణా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎవరైనా భూ కబ్జాలకు, భూ సంబంధిత గొడవల్లో పాల్గొని అమాయకులను మోసం చేస్తే కఠిన చర్యలుంటాయని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం మహేష్, రామగిరి, ముత్తారం, మంథని ఎస్సైలు తాడవేని శ్రీనివాస్, రవి కుమార్, రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహారాన్ని వృథా చేయడం దైవాన్ని అవమానించడమే..!

**రైతుల శ్రమను గౌరవించాలని పిలుపు..ఆహార వృథా నివారణపై అవగాహన కార్యక్రమం**

**అన్నం పరబ్రహ్మ స్వరూపం.. ఆహారాన్ని వృథా చేయొద్దు- రాయలసీమ శకుంతల**




అన్నం పరబ్రహ్మ స్వరూపం.. ఆహారాన్ని వృథా చేయడం దైవాన్ని అవమానించినట్లే అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాయలసీమ శకుంతల పేర్కొన్నారు. ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె నిరాశ్రయుల వసతి గృహంలోని వృద్ధులకు స్వయంగా ఆహారం వండి వడ్డించి మానవతా చాటారు. ఆహారం విలువను వివరించి, రైతుల కష్టాన్ని గుర్తుంచుకొని తినగలిగినంత మాత్రమే తీసుకోవాలని సూచించారు.ఆహార వృథాను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆకలితో ఉన్న వారికి ఆహారం పంచడం గొప్ప సేవ అని శకుంతల అన్నారు. కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కొత్త ఊపు.. కొత్తూరు(సి)లో మహిళా సమైక్య భవనాల శంకుస్థాపన.



డోర్నకల్ నియోజకవర్గంలో మహిళా సాధికారతకు మరింత బలం చేకూర్చే దిశగా కురవి మండలం కొత్తూరు(సి) గ్రామంలో మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.వివిధ గ్రామాల మహిళా సమైక్య సంఘాల కోసం రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ భవనాలు మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధికి కేంద్రాలుగా నిలవనున్నాయి. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలకు ఈ భవనాలు ఉపయోగపడనున్నాయని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ రామచంద్రనాయక్, "ప్రతి మహిళా సంఘం సమాజంలోని ప్రతి కుటుంబానికి సుస్థిర మార్గదర్శకంగా నిలవాలి. మహిళల అభివృద్ధే సమాజ ప్రగతికి పునాది" అని అన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, పీఎస్ఎస్ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి, టీపీసీసీ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వీరన్న నాయక్, సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, కొత్తూరు(సి) గ్రామ సర్పంచ్ బాదావత్ చిన్ని సిరి నాయక్, ఉపసర్పంచ్ పగడాల కృష్ణారెడ్డి, గ్రామ అధ్యక్షులు మలిశేటి వేణు తదితరులు పాల్గొన్నారు. స్థానికులు ఈ భవనాల నిర్మాణం మహిళా సంఘాలకు శాశ్వత వేదికను కల్పించడంతో పాటు డోర్నకల్ నియోజకవర్గంలో మహిళా సాధికారత, సమగ్ర అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని అభిప్రాయపడ్డారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా ఈ నెల 9న ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో ధర్నా



పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం నెలల్లోనే నాలుగు సార్లు పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు, సిపిఎం మండల నాయకులు యూసుఫ్ లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర వామపక్ష పార్టీల నేతలు సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో నాయకులు మాట్లాడుతూ వరుసగా నాలుగు సార్లు ధరలు పెంచడం వల్ల సామాన్య ప్రజలపై పెనుభారం పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిత్యావసర సరుకులు, రవాణా చార్జీలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. రైతులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు,చిరు వ్యాపారులు, మధ్య తరగతి కుటుంబాలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకే పదే పదే ధరలు పెంచుతోందని విమర్శించారు. వెంటనే పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని, ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ ధరల పెంపును వ్యతిరేకిస్తూ ఈ నెల 9వ తేదీ, మంగళవారం ఉదయం 10 గంటలకువామపక్ష పార్టీల ఆధ్వర్యంలో దేవనకొండ ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లి నందు భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు.కావున ప్రజలు, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, యువకులు, ఆటో, లారీ, ట్యాక్సీ డ్రైవర్లు, ప్రజా సంఘాలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

**ప్రధాన డిమాండ్లు:**

1. నాలుగు సార్లు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలి.
2. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్సైజ్ సుంకం, వ్యాట్‌లను 50% తగ్గించాలి.
3. పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలి.
4. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందించాలి.

ఈ కార్యక్రమంలో సిపిఐ,సిపిఎం నాయకులు నాగేంద్ర, కృష్ణ, వీరాంజి, రవి, శ్రీనివాసులు, సురేష్,వీరేష్ సురేంద్ర, రామంజి, భాస్కర్, మద్దిలేటి, నరేష్, మధు, రఫీ తదితరులు పాల్గొనడం జరిగింది.

ధరల భారం భరించలేక ప్రజలు విలవిల.. కలెక్టరేట్ ఆందోళనకు తరలిరావాలి.

# సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు.

– పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరిగిపోతుండటంతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని, ధరల నియంత్రణ కోసం ఈ నెల 10న జిల్లా కలెక్టరేట్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళన కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ కొరివి మండల కౌన్సిల్ సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 12 ఏళ్లుగా కేంద్రంలో కొనసాగుతున్న బీజేపీ పాలనలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు అదుపు తప్పి పెరిగాయని, నిత్యావసర వస్తువుల ధరలు కూడా సామాన్య ప్రజలకు అందని స్థాయికి చేరాయని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల రూపాయల రాయితీలు కల్పిస్తూ, మరోవైపు ప్రజలపై ధరల భారం మోపుతున్నారని ఆరోపించారు. ప్రజల ఆదాయాలు పెరగకపోయినా ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడంతో పేదరికం, నిరుద్యోగం మరింత తీవ్రమయ్యాయని పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసనలు తెలియజేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న, టౌన్ కార్యదర్శి తురక రమేష్, దూదికట్ల సారయ్య, కన్నె వెంకన్న, రమేష్ బాబు, కలగూర నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ధరల పెరుగుదల వ్యతిరేక పోరాటాన్ని విజయవంతం చేయాలని సమావేశం తీర్మానించింది.




# వైసీపీ విమర్శలు వాస్తవాలకు దూరం: గణజాల తాతారావు




కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి వైసీపీ నాయకులు రాజకీయ విమర్శలకు దిగుతున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు, రంపచోడవరం నియోజకవర్గ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి గణజాల తాతారావు విమర్శించారు. ఎన్నికల హామీల అమలుపై వైసీపీ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని ఆయన పేర్కొన్నారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తాతారావు మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనేక హామీలు అమలు కాలేదని, ఇప్పుడు అదే పార్టీ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని చెప్పారు.రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ఆకర్షించడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి కార్యక్రమాలు ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థులు, మహిళలు, దివ్యాంగులు, పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలవుతున్నాయని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గంజాయి మరియు మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. గతంలో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను తిరిగి గాడిలో పెట్టి రాష్ట్రాన్ని ప్రగతి దిశగా నడిపిస్తున్న కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి వైసీపీకి నైతిక హక్కు లేదని గణజాల తాతారావు వ్యాఖ్యానించారు.

# నూతన 5 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు




విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన మరియు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రణాళికలో భాగంగా ఈరోజు 33/11కేవీ జనకాపూర్ ఉపకేంద్రంలో 5 ఎం వి ఏ కెపాసిటీ కలిగిన అదనపు నూతన పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎం ఆర్ టి డివిజనల్ ఇంజనీర్ . రాజేశం, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎస్ పి ఎంటీఆర్ ఎం టీ శరత్ కుమార్ , అసిస్టెంట్ ఇంజనీర్ కాలీశీ భీమిని అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ . రాయ నర్సు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కాకతీయ వైభవాన్ని అధ్యయనం చేసిన

# ట్రైనీ ఐఏఎస్ అధికారులు

– తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "తెలంగాణ దర్శన్" అధ్యయన పర్యటనలో భాగంగా 2025 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు రెండు రోజుల పాటు కాకతీయుల చారిత్రక రాజధాని వరంగల్ నగరంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని పలు చారిత్రక, పర్యాటక, సామాజిక అభివృద్ధి కేంద్రాలను సందర్శించి స్థానిక పరిపాలన, ప్రజా పాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై అవగాహన పొందారు. పర్యటన సందర్భంగా అధికారులు ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప దేవాలయం, వరంగల్ కోట, వెయ్యి స్తంభాల దేవాలయం, భద్రకాళి దేవాలయం తదితర కాకతీయుల వైభవాన్ని ప్రతిబింబించే చారిత్రక ప్రదేశాలను సందర్శించారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఆదర్శ సహకార సంస్థగా గుర్తింపు పొందిన ముల్కనూర్ సహకార సంఘాన్ని సందర్శించి, గ్రామీణాభివృద్ధి, సహకార వ్యవస్థల నిర్వహణపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ట్రైనీ అధికారులు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లను కలిసి జిల్లా పరిపాలన, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు, శాంతిభద్రతల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనకు లైజన్ అధికారిగా



వ్యవహరించిన డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, కాకతీయుల చరిత్ర, వారి పరిపాలనా దక్షత, సాగునీటి వనరుల అభివృద్ధి, దేవాలయ నిర్మాణ శిల్పకళ, సాంస్కృతిక వారసత్వం, ప్రజా సంక్షేమ దృక్పథం వంటి అంశాలను ట్రైనీ అధికారులకు సమగ్రంగా వివరించారు. కాకతీయులు నిర్మించిన చెరువులు, సాగునీటి వ్యవస్థలు, అద్భుతమైన శిల్పకళా సంపద, దేవాలయ నిర్మాణాలు నేటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని, వారి పరిపాలనా విధానం సమాజాభివృద్ధికి ఆదర్శంగా నిలిచిందని ట్రైనీ అధికారులు అభిప్రాయపడ్డారు. పర్యటన ముగింపు సందర్భంగా హరిత హోటల్‌లో బస చేసిన ట్రైనీ అధికారులకు తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ తరఫున రామప్ప దేవాలయం, భద్రకాళి దేవాలయాల ప్రతిరూపాలతో రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు. ఈ పర్యటన విజయవంతం కావడంలో స్థానిక ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, హనుమకొండ ఆర్ఐ దశరథరాం రెడ్డి, హరిత హోటల్ మేనేజర్ అశోక్ రెడ్డి, హోటల్ సిబ్బంది నరేశ్, కిరణ్, సాయి, రచన, భవాని, సంధ్య, రాజు, రెవెన్యూ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, పోలీస్ శాఖ అధికారులు మరియు ఇతర సిబ్బంది విశేష కృషి చేశారు. ఈ ప్రెస్ నోట్‌ను పత్రికా శైలిలో మరింత అధికారికంగా లేదా పర్యాటక శాఖ విడుదల చేసే ఫార్మాట్‌లో కూడా మార్చవచ్చు.

## ప్రజలపై మోదీ సర్కార్ భారం మోపుతోంది

### ఉపసర్పంచ్ శ్రీకాంత్ ముదిరాజ్



– ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరపై కేంద్ర ప్రభుత్వం రూ.29 పెంపు చేయడాన్ని పెద్దపల్లి జిల్లా ఉపసర్పంచ్ ల ఫోరం ప్రధాన కార్యదర్శి, రాజాపూర్ ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు, పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో గ్యాస్ సిలిండర్ ధరను మరింత పెంచడం ప్రజలపై అదనపు భారం మోపడమేనన్నారు. గ్యాస్ ధరల పెంపు వల్ల గృహిణులు, కార్మికులు, రైతులు, సాధారణ కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ధరలను పెంచడం సరైన విధానం కాదని, ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## 25 ఏళ్ల తర్వాత కలిసిన సహపాఠులు.. జ్ఞాపకాల సందడిలో మోదుగులగూడెం పాఠశాల.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ.



కాలం గడిచినా స్నేహబంధాలు చెదరవని నిరూపిస్తూ జెడ్పీఎస్ఎస్ మోదుగులగూడెం పాఠశాల 2001-2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మోదుగులగూడెం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న సహపాఠులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని విద్యార్థి దశలోని మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల రోజులలో జరిగిన అనుభవాలు, గురువుల బోధనలు, స్నేహితులతో గడిపిన క్షణాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. 25 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకోవడం జీవితంలో మరపురాని అనుభూతిగా భావిస్తున్నామని పూర్వ విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో చెన్నబోయిన ఉపేందర్, గడ్డం కేశవ్, కన్నం రాంబాబు, తోట మల్లేష్, కనికుంట్ల మల్లేష్, ఐలి మల్లేష్, నిమ్మనగంటి ఉపేందర్, ఉపేంద్ర తదితరులు పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం సహపాఠుల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు పాఠశాల రోజుల మధురానుభూతులను మరోసారి సజీవం చేసింది.

## స్నేహబంధాలకు ప్రతీకగా వివేకానంద పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

### హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి.



మరిపెడ పట్టణంలో 2002-03 విద్యా సంవత్సరానికి చెందిన వివేకానంద పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఎన్నో సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న సహపాఠులు విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి పూర్వ విద్యార్థులను అభినందించారు. విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహాలు జీవితాంతం కొనసాగడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో విద్యతో పాటు గురువుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గురువులు కూడా విద్యార్థులతో ఆనాటి అనుభవాలను పంచుకుంటూ వారి అభివృద్ధిని చూసి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దూగుంట్ల వెంకన్న, గంధసిరి రమేష్, రవీందర్, యాకుబ్, డేవిడ్, బొడ్డు సంపత్, లక్ష్మణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల ఈ ఆత్మీయ సమ్మేళనం పాత జ్ఞాపకాలను మరోసారి సజీవం చేయడంతో పాటు స్నేహబంధాలను మరింత బలోపేతం చేసిన సందర్భంగా నిలిచింది.

## అర్హులైన ప్రతీ ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓసీని సద్వినియోగం చేసుకోవాలి



అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద లబ్ధిదారులకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చింతల్ డివిజన్ కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా చింతల్ డివిజన్ కు చెందిన టి. విజయలక్ష్మి భర్త టి.సురేష్ రూ.1,25,000 మంజూరు కాగా లబ్ధిదారులకు మాజీ కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకులు బస్వరాజ్, కేపీ.వెంకటేష్, శేఖర్ రావు, ఆకుల ప్రభాకర్ గుప్తా, సామ్రాట్ లు ఎల్వోసీ పత్రాలను అందజేశారు.

## శిల్పారామం లో ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు



మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీ భాస్కర డాన్స్ అకాడమీ గురువర్యులు డి. సాత్విక, డాక్టర్ కళాకృష్ణ, కళారత్న ఉమా మహేశ్వర్ పాత్రుడు ఆధ్వర్యం లో కళాప్రపూర్ణ కీర్తిశేషులు డాక్టర్ నటరాజ రామకృష్ణ వర్ధంతి సందర్బంగా ఆంధ్రనాట్యం, పేరిణి నృత్య నీరాజనం అర్పించారు. ఈ కార్యక్రమంలో కుంభ హారతి, వినాయక కౌతం, కృష్ణయ్య జన్మించే, శివ కైవారం, నవజనార్ధన పారిజాతం, త్రిపురసంహార శబ్దం, సంధ్య సమయం మొదలైన అంశాలను దాదాపుగా ఎనభై మంది కళాకారులూ పాల్గొని నృత్యార్పణం చేసారు.



## జాతీయ ర్యాంకింగ్ టోర్నీలో సుచిత్ర అకాడమీ జోడీకి స్వర్ణం



– గచ్చిబౌలిలో నిర్వహించిన యోనెక్స్-సన్‌రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ (అండర్-15) జాతీయ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో సుచిత్ర బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన కిమ్‌కిమ్ ఖోంగ్‌సాయ్, లియాన్‌సాంగ్‌పుయా జోడీ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. నాలుగో సీడ్‌గా బరిలోకి దిగిన ఈ జంట టోర్నీ అంతటా అద్భుత ఆటతీరుతో ఆకట్టుకుని జాతీయ ర్యాంకింగ్ ఛాంపియన్లుగా నిలిచింది. సెమీఫైనల్లో రెండో సీడ్ జోడీపై ఉత్కంఠభరిత విజయాన్ని నమోదు చేసిన కిమ్‌కిమ్-లియాన్‌సాంగ్‌పుయా జంట, ఫైనల్లో 21-10, 21-15 స్కోరుతో ప్రత్యర్థులను ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ ఇద్దరు క్రీడాకారుల ప్రతిభను రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందకముందే సుచిత్ర బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ కె.ప్రదీప్ రాజు గుర్తించారు. మణిపూర్‌కు చెందిన ఈ క్రీడాకారులను అకాడమీ లోకి తీసుకువచ్చి ఉన్నత స్థాయి శిక్షణ, విద్యా సహాయం, వసతి, ఫిట్‌నెస్, జాతీయ స్థాయి పోటీల అనుభవం వంటి అవకాశాలు కల్పించారు. ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను చిన్న వయసులోనే గుర్తించి వారికి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రొఫెషనల్ మార్గదర్శకత్వం అందించాలనే లక్ష్యంతో ప్రదీప్ రాజు నిరంతరం కృషి చేస్తున్నారు. కిమ్‌కిమ్, లియాన్‌సాంగ్‌పుయాల విజయం ఆయన దీర్ఘకాలిక క్రీడాకారుల అభివృద్ధి ప్రణాళికకు నిదర్శనంగా నిలిచింది. ప్రస్తుతం దేశంలోని ప్రముఖ బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రాల్లో ఒకటిగా ఎదిగిన సుచిత్ర బ్యాడ్మింటన్ అకాడమీ జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దుతూ కొత్త తరం ఛాంపియన్లను తయారు చేస్తోంది. కిమ్‌కిమ్, లియాన్‌సాంగ్‌పుయాల స్వర్ణ విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ, సరైన సమయంలో గుర్తించిన ప్రతిభకు తగిన ప్రోత్సాహం లభిస్తే అసాధారణ విజయాలు సాధించవచ్చనే విషయాన్ని మరోసారి రుజువు చేసింది.

## ఖాట్మండు కళింగ సాహిత్య ఉత్సవంలో బి.పి. ఆచార్య కవితా సంకలనం ఆవిష్కరణ



నేపాల్ రాజధాని ఖాట్మండులో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఖాట్మండు కళింగ సాహిత్య ఉత్సవం (ఖట్మండ్ కలింగ లిటరసీ ఫెస్టివల్) నాల్గవ ఎడిషన్‌లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, రచయిత బి.పి. ఆచార్య సంపాదకత్వం వహించిన "పోయెమ్స్ ఆ క్రాస్ టైం" కవితా సంకలనం అంతర్జాతీయ పాఠకుల కోసం ఘనంగా ఆవిష్కరించబడింది. ఈ పుస్తకాన్ని నేపాల్ మాజీ ప్రధాన మంత్రి, మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కార్కి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, ప్రముఖ ఒడియా రచయిత్రి డాక్టర్ ప్రతిభా రాయ్ తో పాటు భారత్, నేపాల్‌కు చెందిన పలువురు సాహితీవేత్తలు, కవులు, మేధావులు పాల్గొన్నారు. "పోయెమ్స్ అక్రాస్ టైం" ప్రత్యేకత ఏమిటంటే, ఇది ఒకే కుటుంబానికి చెందిన మూడు తరాల సాహిత్య సృజనను ఒకే సంకలనంగా పాఠకుల ముందుకు తీసుకువచ్చింది. ఇందులో బి.పి. ఆచార్య, ఆయన పెద్దన్నయ్య దివంగత డాక్టర్ డి.పి. ఆచార్య, అలాగే విదేశాల్లో స్థిరపడిన ఆయన మేనల్లుడు అన్షుమన్ రచించిన కవితలు చోటు చేసుకున్నాయి. కాలం, అనుభవాలు, సంస్కృతులు, భౌగోళిక నేపథ్యాలు భిన్నమైనప్పటికీ మానవీయ భావోద్వేగాలు, కుటుంబ బంధాలు, జీవన తాత్వికత, కాల ప్రవాహం వంటి విశ్వవ్యాప్త అంశాలను ఈ కవితలు ప్రతిబింబిస్తున్నాయి. మూడు తరాల సాహిత్య దృక్పథాలను సమన్వయం చేసిన ఈ సంకలనం సమకాలీన ఆంగ్ల కవిత్వంలో ఒక విశిష్ట కృషిగా నిలుస్తుందని సాహిత్య విమర్శకులు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ పాఠకులను దృష్టిలో ఉంచుకుని ప్రచురించిన ఈ పుస్తకం ప్రస్తుతం అమెజాన్ వేదిక ద్వారా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంది. ఖాట్మండు కళింగ సాహిత్య ఉత్సవం వంటి అంతర్జాతీయ సాహిత్య వేదికపై ఈ కవితా సంకలనం ఆవిష్కరణ జరగడం భారతీయ సాహిత్యానికి, ముఖ్యంగా ఒడిశా సాహిత్య సంప్రదాయానికి అంతర్జాతీయ గుర్తింపును మరింత పెంచిందని ఉత్సవ నిర్వాహకులు పేర్కొన్నారు.

## డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

– ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి, హనుమకొండ, పరకాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలతో హాజరుకావాలని, అందిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.



# స్టార్లు, బడ్జెట్ అవసరం లేదు..
# ఈ సినిమా చూసి నేర్చుకోండి: రామ్ గోపాల్ వర్మ

**తక్కువ బడ్జెట్ హారర్ ఫిల్మ్ 'అబ్సెషన్'పై దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ప్రశంసలు**

**రూ.6.5 కోట్ల బడ్జెట్‌తో రూ.1500 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన సినిమా**

**భారీ బడ్జెట్, స్టార్లు లేకుండానే విజయాలు సాధ్యమని వర్మ వ్యాఖ్య**

**ఫిల్మ్ ఎడిటింగ్, సౌండ్ డిజైన్ టెక్నిక్స్‌పై వర్మ ఆసక్తికర విశ్లేషణ**

**ప్రస్తుతం సినీ వర్గాల్లో వర్మ వ్యాఖ్యలు చర్చనీయాంశం**



ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ హాలీవుడ్ హారర్ సినిమా 'అబ్సెషన్'పై ప్రశంసల వర్షం కురిపించారు. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సాధించిన అసాధారణ విజయం, సినీ పరిశ్రమలోని నమ్మకాలను మార్చేస్తుందని, ఇది ఒక 'రీసెట్ బటన్' లాంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో ఆయన సుదీర్ఘ విశ్లేషణను పంచుకున్నారు. కర్రీ బార్కర్ దర్శకత్వంలో వచ్చిన 'అబ్సెషన్' చిత్రాన్ని కేవలం 7,50,000 డాలర్ల (సుమారు రూ. 6.5 కోట్లు) బడ్జెట్‌తో నిర్మించారు. కానీ ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద 170-179 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 1,500 కోట్లు) వసూళ్లను సాధించి సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో వర్మ స్పందిస్తూ, "భారీ బడ్జెట్లు, పెద్ద స్టార్లు, వీఎఫ్ఎక్స్ హంగులు ఉన్న సినిమాలే థియేటర్లలో ఆడతాయనే నమ్మకాన్ని 'అబ్సెషన్' పటాపంచలు చేసింది" అని పేర్కొన్నారు. ఈ సినిమాను పెద్ద స్టార్లు లేకుండా, భారీ సెట్టింగులు కాకుండా కేవలం ఓ ఇంట్లోని రెండు గదులు, కారు, ఒక చిన్న స్టోర్‌లో చిత్రీకరించారని వర్మ గుర్తుచేశారు. దీని అసలు నిర్మాణ వ్యయం రూ. 70 లక్షలకు మించి ఉండదని ఆయన అంచనా వేశారు. దర్శకుడి టేకింగ్, కెమెరా పనితనం, ఎడిటింగ్ శైలి, ముఖ్యంగా సౌండ్ డిజైన్ టెక్నిక్స్ అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. సినిమా ఎడిటింగ్ అస్తవ్యస్తంగా ఉన్నా ఒక ఉద్దేశంతో సాగిందని, లైటింగ్ విషయంలో డేవిడ్ ఫించర్ శైలిని గుర్తు చేసిందని విశ్లేషించారు. ప్రముఖ మీడియా కథనాల ప్రకారం, ఈ సినిమా ఇండియాలోనూ మంచి వసూళ్లు రాబడుతోంది. తక్కువ బడ్జెట్‌తో నాణ్యమైన సినిమాలు ఎలా తీయవచ్చో చెప్పడానికి 'అబ్సెషన్' ఒక ఉదాహరణ అని, దీని మేకింగ్ విధానంపై అధ్యయనం చేయాలని వర్మ సూచించారు.

# చరణ్ నటన మాస్టర్‌క్లాస్.. నన్ను ఇన్‌స్పైర్ చేశావ్ అన్నా: 'పెద్ది'పై వరుణ్ తేజ్ ఎమోషనల్ రివ్యూ

**రామ్ చరణ్ -పెద్ది- చిత్రంపై వరుణ్ తేజ్ ప్రశంసల జల్లు**

**సినిమా తనను మానసికంగా కదిలించిందని వెల్లడి**

**దర్శకుడు బుచ్చిబాబు, నటులు శివన్న, జగపతిబాబులను కొనియాడిన వరుణ్**

**చరణ్ నటన ఒక మాస్టర్‌క్లాస్ అంటూ భావోద్వేగభరిత వ్యాఖ్యలు**

**సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వరుణ్ తేజ్ ట్వీట్**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, సంచలన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వచ్చిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుని విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సినిమాపై సినీ ప్రముఖుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఈ చిత్రంపై మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. చిత్ర బృందాన్ని అభినందిస్తూ, ముఖ్యంగా తన సోదరుడు రామ్ చరణ్ నటనపై ఆయన చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. కొన్ని సినిమాలు మాత్రమే మనసును బలంగా తాకుతాయని, 'పెద్ది' తనను మానసికంగా ఎంతో కదిలించిందని వరుణ్ తేజ్ తన పోస్టులో పేర్కొన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా, ఎన్నిసార్లు కిందపడినా తిరిగి నిలబడాలనే స్ఫూర్తిదాయకమైన సందేశం ఈ సినిమాలో తనకు బాగా నచ్చిందని వివరించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా ఒక బలమైన కథను ఎంతో నమ్మకంతో, అద్భుతమైన ప్రతిభతో తెరకెక్కించారని ప్రశంసించారు. అంతేకాకుండా, సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ తమ పాత్రలకు ప్రాణం పోశారని కొనియాడారు. ముఖ్యంగా సీనియర్ నటుడు జగపతిబాబు, కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ (శివన్న) నటన అద్భుతంగా ఉందని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇక, తన అన్న రామ్ చరణ్ నటన గురించి వరుణ్ తేజ్ భావోద్వేగభరితంగా స్పందించారు. "చరణ్ అన్నా, నీ నటన చూశాక నాకు మాటలు రావడం లేదు. 'పెద్ది' పాత్రలోకి నువ్వు పరకాయ ప్రవేశం చేసిన తీరు అమోఘం. ఆ పాత్రను సజీవంగా మలిచి, ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేయడం నిజంగా ఒక మాస్టర్‌క్లాస్" అని వరుణ్ కొనియాడారు. ఒక నటుడిగా తనను చరణ్ మరోసారి ఎంతగానో ఇన్‌స్పైర్ చేశాడని, అందుకు ధన్యవాదాలని చెబుతూ ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం 'పెద్ది' చిత్రంపై, రామ్ చరణ్ నటనపై వరుణ్ తేజ్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అన్నయ్య సినిమా విజయంపై తమ్ముడి స్పందన మెగా అభిమానులను ఆకట్టుకుంటోంది.





# అలాంటి పాత్రలకు మమ్మల్ని ఎందుకు నిందిస్తారు?

**హీరోయిన్ల పాత్రల విషయంలో నటీమణులను నిందించడంపై డింపుల్ హయతి స్పందన**

**తప్పు నటీమణులది కాదు, దర్శకనిర్మాతలు, వ్యవస్థదేనని వ్యాఖ్య**

**వచ్చిన అవకాశాలతోనే పైకి రావాలని ప్రయత్నిస్తామని వెల్లడి**

**హీరో ప్రాధాన్యమున్న కథల్లో నటీమణులకు స్వేచ్ఛ ఉండదని ఆవేదన**

**మనకు మంచి సినిమాలు, మెరుగైన అనుభవాలు అవసరమని పిలుపు**

టాలీవుడ్ నటి డింపుల్ హయతి సినీ పరిశ్రమలో హీరోయిన్లకు ఇస్తున్న పాత్రలపై, వారిని నిందించే ధోరణిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బలహీనమైన పాత్రలు చేసినందుకు నటీమణులను నిందించడం సరికాదని, అసలు తప్పు అలాంటి పాత్రలే అమ్ముడవుతాయని నమ్మే వ్యవస్థది, దర్శకనిర్మాతలదని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. 'పెద్ది'లో జాన్వీ కపూర్ వంటి స్టార్ హీరోయిన్‌కు ఇచ్చిన పాత్రపై తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో డింపుల్ హయతి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "ఈ రోజు మనం నటీమణుల పాత్రలు ఎలా రాస్తున్నారు అనే దాని గురించి మాట్లాడుకుంటున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఒక పాత్ర చేసిన తర్వాత వెంటనే ఆ నటిని నిందించే ధోరణి కనిపిస్తోంది. కానీ, దయచేసి నటిని నిందించకండి. వ్యవస్థను, మేకర్స్‌ను నిందించండి. ఎందుకంటే, ఏది అమ్ముడుపోతుందని వారు నమ్ముతారో, అలాంటి పాత్రలనే సృష్టిస్తారు. మేము నటీనటులుగా, మాకు లభించిన అవకాశాల పరిధిలోనే పనిచేస్తాం. వాటితోనే పెద్ద సినిమాలు చేసి, ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవ్వాలని ఆశిస్తాం. ఒకవేళ పాత్రలు బలంగా లేకపోతే, ఆ బాధ్యత ఆ పాత్రను పోషించిన నటిపై కాకుండా, ఆ కథను రాసిన రచయితలు, తీసిన దర్శకులపైనే ఎక్కువగా ఉంటుంది. దురదృష్టవశాత్తు, మేము పోషించే పాత్రల వల్ల మమ్మల్ని ఒక మూసలో బంధించేస్తున్నారు. మా పూర్తి నటనను ప్రదర్శించే అవకాశం ఇవ్వకుండానే ఒక ఇమేజ్‌ను కట్టబెడుతున్నారు. అదే హీరో సెంట్రిక్ కథల విషయానికొస్తే, వారికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. మనం ఏది చూస్తామో దాన్నే నమ్ముతాం. కానీ, సినిమా నిర్మాణం వెనుక ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఇది ఒక్కరి చేతిలో ఉండే నిర్ణయం కాదు. అయితే, మనందరం కలిసి ఏకగ్రీవంగా ఒక విషయాన్ని చెప్పగలం. మనం ఇంకా మంచి అనుభవాలకు, మెరుగైన చిత్ర నిర్మాణానికి అర్హులం. దాని కోసం అందరం కలిసి నిలబడాలి" అంటూ ట్వీట్ చేశారు.




# మూడు రోజుల్లోనే భారీ వసూళ్లు.. అన్‌స్టాపబుల్‌గా దూసుకుపోతున్న 'పెద్ది'

**బాక్సాఫీస్ వద్ద 'పెద్ది' సినిమాకు వసూళ్ల వర్షం**

**మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 236.7 కోట్ల గ్రాస్**

**అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్తోందని ప్రకటించిన చిత్రబృందం**

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వచ్చిన పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. ఈ చిత్రం విడుదలైన కేవలం మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 236.7 కోట్ల గ్రాస్ వసూలు చేసి అన్‌స్టాపబుల్‌గా దూసుకుపోతోంది. ఈ సినిమా తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 135.36 కోట్ల భారీ గ్రాస్‌తో అద్భుతమైన ఆరంభాన్ని అందుకుంది. రెండో రోజు ముగిసేసరికి ఈ వసూళ్లు రూ. 181.8 కోట్లకు చేరాయి. తాజాగా మూడో రోజు కూడా అదే జోరు కొనసాగించి, మొత్తం రూ. 236.7 కోట్ల గ్రాస్‌ను సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా 'బాక్సాఫీస్ ఛాంపియన్ పెద్ది అన్‌స్టాపబుల్' అనే క్యాప్షన్‌తో ఓ ప్రత్యేక పోస్టర్‌ను సోషల్ మీడియాలో విడుదల చేసింది. థియేటర్ కలెక్షన్లతో పాటు ఆన్‌లైన్ టికెట్ అమ్మకాల్లోనూ ఈ సినిమా సరికొత్త రికార్డులు నెలకొల్పుతోంది. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్‌లు అయిన బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్‌లలో కలిపి ఇప్పటివరకు ఏకంగా 4 మిలియన్లకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. వారాంతంలో రికార్డు స్థాయి వసూళ్లు సాధించిన ఈ చిత్రం, రానున్న రోజుల్లో మరిన్ని మైలురాళ్లను అందుకుంటుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.




# 'సింగ్ గీతం'.. 20 ఏళ్లప్పుడు విన్న కథ, 70 ఏళ్లకు చూస్తున్నా: కమల్ హాసన్

లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపొందిన వెరైటీ కథా చిత్రం 'సింగ్ గీతం'. వైజయంతి మూవీస్, స్వప్న సినిమా బ్యానర్లపై నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ చిత్రంలో ఆయాన్, అహల్యా బమ్రూ, శాలిని కొండెపుడి ప్రధాన పాత్రలు పోషించారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. ఈ సినిమా జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో, చెన్నైలో గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకకు యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ ముఖ్య అతిథిగా హాజరై, దర్శకుడు సింగీతంతో తనకున్న అనుబంధాన్ని, ఆయన ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా కమల్ హాసన్ మాట్లాడుతూ, "మాయాబజార్ నుంచి ఇప్పటి సింగ్ గీతం వరకు సింగీతం గారిలో మార్పు లేదు. సినిమా ఆయనతోనే ఉంది. ఇది చాలా అరుదు. నాకు 20 ఏళ్లు ఉన్నప్పుడు ఆయనతో పనిచేయడం మొదలుపెట్టాను. ఆయన సినిమాకు నిర్మాతగా, సహాయ దర్శకుడిగా కూడా పనిచేశాను. చాలా ఏళ్ల క్రితం ఆయన నాకు రెండు కథలు చెప్పారు. ఒకటి 'పుష్పక విమానం'గా వచ్చింది. ఇప్పుడు రెండో కథ 'సింగ్ గీతం'గా రాబోతోంది. అప్పుడు నాకు 20 ఏళ్లు, ఇప్పుడు 70. ఇన్నాళ్లకు ఆ సినిమాను చూడబోతున్నాను. కొన్ని ఆలోచనలు, కథలు టైమ్‌లెస్‌గా ఉంటాయి. సింగీతం గారి కథలు అలాంటివే" అని అన్నారు. సింగీతంతో తనకున్న బంధాన్ని గుర్తుచేసుకుంటూ, "పుష్పక విమానం సినిమాను ఫైవ్‌స్టార్ హోటల్‌లో, పూర్తిగా ఏసీలో తీశామని గర్వంగా చెప్పుకుంటాం. అలాగే 'ముంబై ఎక్స్‌ప్రెస్' చిత్రాన్ని కూడా ఎంతో ఎంజాయ్ చేస్తూ చేశాం. సింగీతం గారు ఇప్పటి జెన్జీ కంటే ముందుంటారు. ఆయనకు సహాయ దర్శకుడిగా ఉండటానికి నేను ఇప్పటికీ ఇష్టపడతాను. 'సింగ్ గీతం' సినిమాను నేనే నిర్మించిన భావన కలుగుతోంది. ఇది రాజ్ కమల్ ఫిల్మ్స్ నిర్మించి ఉంటే బాగుండేదని అనిపించే చిత్రాల్లో ఒకటి. మూడు నెలల ముందే చెప్పి ఉంటే, నేను కూడా యూనిట్‌లో భాగమై ఉండేవాడిని" అంటూ నవ్వుతూ వ్యాఖ్యానించారు. సినిమా పట్ల ప్యాషన్ ఉండాలని చెబుతూ, "సినిమా అనేది ప్యాషన్‌తో చేయాల్సిన పని. అలా చేస్తేనే పుష్పక విమానం లాంటి ఊహించని విజయాలు వస్తాయి. ఆ ప్యాషన్‌ను మనం సింగీతం గారి నుంచి నేర్చుకోవాలి. ఈ సినిమాను అంత ప్యాషన్‌తో నిర్మిస్తున్న వైజయంతి మూవీస్, స్వప్న గారికి ధన్యవాదాలు. 'సింగీతం' గారి పేరును చాలామంది 'సంగీతం' అని తప్పుగా పలుకుతారు. కానీ ఈ సినిమాతో ఆ కన్ఫ్యూజన్ పోతుంది.

# 'పెద్ది' మూవీ కెమెరా యాంగిల్స్‌పై జాన్వీ కపూర్ అప్పుడే అభ్యంతరం?.. లీకైన చాట్స్ వైరల్!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటించిన స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' (ౡవసఎఱ) బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ, సినిమాను చుట్టుముట్టిన వివాదాలు మాత్రం తగ్గడం లేదు. జూన్ 4న విడుదలైన ఈ చిత్రం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 150 కోట్లకు పైగా వసూలు చేసి రికార్డు సృష్టించింది. కానీ, ఈ చిత్రంలో జాన్వీ కపూర్ పోషించిన 'అచ్చియ్యమ్మ' పాత్రను కేవలం గ్లామర్ కోణంలో, అసభ్యకరమైన కెమెరా యాంగిల్స్‌తో చూపించారంటూ నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ వివాదం ఇలా ఉంచితే, తాజాగా జాన్వీ కపూర్ అభిమానుల పేజీల ద్వారా కొన్ని ప్రైవేట్ చాట్ స్క్రీన్‌షాట్లు, వీడియోలు బయటకు రావడం సంచలనం సృష్టిస్తోంది. గతేడాది అక్టోబర్ 30 నాటివిగా భావిస్తున్న ఈ సందేశాల ప్రకారం.. షూటింగ్ సమయంలోనే జాన్వీ కపూర్ కొన్ని వివాదాస్పద షాట్స్‌ను తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. "నా చెస్ట్, నడుము భాగాలను ఫోకస్ చేసే షాట్స్ (చీశీ ఎఎ ఖఅఌ ఘుఱర్ ఒష్ట్రశీం) వద్దని నేను ముందే దర్శకుడికి చెప్పాను" అని జాన్వీ ఆ చాట్‌లో పేర్కొంది. అంతేకాకుండా, తోటి నటుడు రామ్ చరణ్ ఈ విషయంలో తనకు అండగా నిలిచారని, సదరు కెమెరా యాంగిల్స్ తీయవద్దని దర్శకుడిని గట్టిగా మందలించారని ఆ చాట్స్‌లో పేర్కొంది. "రామ్ సార్ చాలా మంచివారు, ఈ ఇండస్ట్రీలోనే ఆయన బెస్ట్" అని ఆమె పేర్కొన్నట్లు లీకైన చాట్స్ చెబుతున్నాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com